వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల
ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 27 విశాఖపట్నం, 1 నవంబరు 2022 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో
రిపోర్టింగ్- డీటీపి- ప్రింటింగ్- వీడియో
ఫిల్మింగ్- సబ్ ఎడిటింగ్- మార్కెటింగ్-
అడ్వర్టైజింగ్‌లలో ఉచిత
శిక్షణ కొరకు సంప్రదించండి.
9393949345

## ప్రతి నియోజక వర్గంలో స్కిల్ హబ్ ఏర్పాటు




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రపంచంలో నైపుణ్యంతో కూడిన మానవవనరుల సంస్థ అయినటువంటి ర్యాండ్ స్టాడ్ ఇండియా నూతన కార్యాలయాన్ని విశాఖపట్నంలో ప్రారంభించడం ఎంతో శుభ పరిణామమని రాష్ట్ర పరిశ్రమలు, పెట్టుబడులు- ప్రాధమిక వసతులు, వాణిజ్యం ,ఐటీ శాఖా మంత్రి గుడివాడ అమర్ నాథ్ అన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక గ్రాండ్ బే హెూటల్ లో ఏర్పాటు చేసిన ర్యాండ్ స్టాడ్ ఇండియా నూతన కార్యాలయ ప్రారంబోత్సవ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో పేరు గాంచి గత 30 సంవత్సరాలుగా భారత దేశంలో కార్యకలాపాలు నిర్వహిస్తూ నేడు విశాఖ వేదికగా కార్యక్రమాలు ప్రారంభించడం ఎంతో ఆనందదాయకమన్నారు. కోవిడ్ తరువాత ఉద్యోగ అవకాశాలు తగ్గిన నేపద్యంలో ఇక్కడ ఉన్న విద్యార్థులకు ర్యాండ్ స్టాడ్ ఇండియా ఎంతో ఉపయోగమన్నారు. ఈ సంస్థ ద్వారా రానున్న రెండు సంవత్సరాలలో సుమారు 6వేల మందికి ఉద్యోగ అవకాశాలు పొందుతారన్నారు. విశాఖలో ర్యాండ్ స్టాడ్ ఇండియా నూతన కార్యాలయ ఏర్పాటు విషయంలో ప్రభుత్వం ఎప్పుడూ సపోర్టుగా ఉంటుందని, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు. భవిష్యత్తులో విశాఖపట్నం ఐటి డిస్టినేషన్ గా రూపాంతరం చెందుతుందన్నారు. మానవవనరుల అభివృద్ధికై గ్రామాలలో డిజటల్ లైబ్రెరీలను ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. ప్రతి నియోజక వర్గంలో మానవవనరుల అభివృద్ధికై స్కిల్ హబ్ ను ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు.

అంతకు ముందు ర్యాండ్ స్టాడ్ ఇండియా లోగో ను మంత్రి ఆవిష్కరించారు. చివరగా సంస్థ ప్రతి నిధులు మంత్రిని శాలువ కప్పి సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ర్యాండ్ స్టాడ్ ఇండియా ఎం .డి. మరియు సి.ఇ.ఓ విశ్వనాద్ టి ఎస్, సంస్థ ప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి అంటే అందమైన అంకెల రూపం కాదు.. వాస్తవంగా చూపాలి

**తాడేపల్లి:** వివరాల నమోదు సమగ్రంగా ఉంటేనే.. అభివృద్ధిలో ఏ స్థాయిలో ఉందో.. లక్ష్యాల సాధన దిశలో ఎక్కడున్నామో స్పష్టంగా తెలుస్తుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. సోమవారం తన క్యాంప్ కార్యాలయంలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై ఆయన సంబంధిత అధికారులతో సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా.. ప్రతి అంశంలోకూడా సాధించాల్సిన ప్రగతిపై క్షేత్రస్థాయిలో నిశిత పరిశీలన, పర్యవేక్షణ చేయాలని అధికార యంత్రాంగానికి, సీఎం జగన్ దిశానిర్దేశం చేశారు.

సీఎం వైఎస్ జగన్ మాటల్లో.. గ్రామ, వార్డు సచివాలయాల రూపంలో మన ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయాలతో గొప్ప వ్యవస్థను తీసుకొచ్చింది. అలాంటి సచివాలయాల నుంచి నిరంతర పర్యవేక్షణ, చేస్తున్న ప్రగతికి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయడం చాలా ముఖ్యమైన అంశం. లేకపోతే సుస్థిర ప్రగతి లక్ష్యాలను చేరుకునే ప్రయాణంలో వాస్తవికత దూరం అవుతుంది. ప్రగతి అనేది కేవలం అందమైన అంకెల రూపంలో చూపడం కాదు, అవి వాస్తవాలుగా కనిపించాలని స్పష్టం చేశారాయన.

ఆధార్ కార్డు నంబరు, వివరాలతో సహా డేటా నిక్షిప్తం చేయడంతోపాటు వచ్చిన మార్పులను చెప్పగలిగేలా ప్రగతి కనిపించాలి. ఏమైనా సమస్యలు ఉంటే వాటిని గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలోనే గుర్తించి పరిష్కారాలు కూడా చూపాలి. ఉదాహరణకు.. రక్తహీనతను నివారించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీనికోసం సంపూర్ణ పోషణ, సంపూర్ణ పోషణ ప్లస్ అమలు చేస్తున్నాం. వీటిని అందుకుంటున్న మహిళల ఆరోగ్యంపై పర్యవేక్షణ కచ్చితంగా ఉండాలి.



ఆడపడుచులకు సరైన ఆహారం అందుతుందా? లేదా? అనేదానిపై గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలోనే నిశిత దృష్టి ఉండాలి. గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందికి ఆ స్థాయిలో బాధ్యత, జవాబుదారీతనం ఉండాలి. ప్రభుత్వంలో వివిధ విభాగాల తరపున గ్రామ వార్డు సచివాలయాల్లో సిబ్బంది ఉన్నారు. తాము అనుకుంటున్న లక్ష్యాల సాధనకు గ్రామ, వార్డు సచివాలయాలను చోదక శక్తిలా వాడుకుని అందులోని సిబ్బందిని పూర్తి స్థాయిలో భాగస్వాములు చేయాలి. సుస్థిర లక్ష్యాల సాధనలో గ్రామ, వార్డు సచివాలయాలు యూనిట్‌గా ఉండాలి.

సచివాలయాల్లో సిబ్బంది పనితీరుపై పర్యవేక్షణకు మండలాల వారీగా వివిధ విభాగాలకు చెందిన అధికారులు ఉండాలి. వీరు సచివాయాల్లోని ఆయా విభాగాలకు చెందిన సిబ్బంది పనితీరుపై పర్యవేక్షణ చేయాలి. దీనికి సంబంధించి ఎస్‌ఓపీలను రూపొందించుకోవాలి. ప్రభుత్వంలో ప్రతి విభాగానికి చెందిన విభాగాధిపతి ప్రతినెలలో రెండు సార్లు గ్రామ, వార్డు సచివాలయాలను సందర్శించాలి. ఆ శాఖకు చెందిన సచివాలయ ఉద్యోగులు ఏరకంగా పనిచేస్తున్నారు? ప్రగతి లక్ష్యాల సాధన దిశగా ఏ రకంగా పనిచేస్తున్నారు? అనేది పరిశీలన చేయాలి. దీనివల్ల సిబ్బందికి సరైన మార్గదర్శకత్వం లభించడంతో పాటు అవగాహన కల్పించగలుగుతారు. ఎప్పటికప్పుడు వివరాల నమోదు కూడా సమగ్రంగా జరుగుతుందా? లేదా? అన్నదానిపై కూడా పరిశీలన, పర్యవేక్షణ జరుగుతుంది. అంతేకాదు..

లక్ష్యాల సాధన దిశలో మనం ఎక్కడున్నామో కూడా తెలుస్తుంది. గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో వాస్తవిక రూపం దాల్చిన అంశాలకు సంబంధించి వివరాల నమోదు ఎలా జరుగుతుంది? అనే విషయంపై జేసీలు, కలెక్టర్లు కూడా పరిశీలన చేయాలి. దీనివల్ల సచివాలయాల సిబ్బందిలో మెరుగైన పనితీరు కనిపిస్తుంది. అంతేకాదు ప్రగతి లక్ష్యాల సాధనలో మనం అడుగులు ముందుకుపడతాయి. దేశంలో రాష్ట్రం నంబర్ వన్‌గా నిలుస్తుంది. గ్రామ, వార్డు సచివాలయాలను ఓనర్‌షిప్ చేసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రతి ప్రభుత్వ విభాగానికి మండలాల వారీగా అధికారులను నియమించు కోవాలి. వీలైనంత త్వరగా ఈ అధికారుల నియామకం కావాలి.

గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందికి నిర్దేశించిన ఎస్‌ఓపీలను మరోసారి పరిశీలించి వాటిలో మార్పులు, చేర్పులు అవసరమైతే చేయండి. నెలకు కనీసం రెండు సచివాలయాలను ప్రభుత్వ విభాగాధిపతులు పర్యవేక్షించాలి. కలెక్టర్లు, జేసీలు ఎలా పర్యవేక్షణ చేస్తున్నారో కూడా పరిశీలన చేయాలి. వ్యవసాయం, విద్య, మహిళ శిశు సంక్షేమం, ఆరోగ్యం తదితర రంగాల్లో మనం ఖర్చు చేస్తున్నట్టుగా దేశంలో ఏ ప్రభుత్వంకూడా ఖర్చు చేయడంలేదు. అందుకనే ఓనర్‌షిప్ తీసుకుని వాటిని సమగ్రంగా పర్యవేక్షణ (మిగతా 2లో)

## ఆంగ్లభాషను అందరికీ చేరువ చేయడం అభినందనీయం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంగ్లభాషను అందరికీ చేరువ చేసే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలు అభినందనీయ మని అమెరికన్ కాన్సుల్ జనరల్ (హైదరాబాద్) జెన్నిఫర్ లార్సన్ అన్నారు. భారతీయ విద్యార్థులకు అమెరికా అందిస్తున్న అంగ్ల భాష శిక్షణ తరగతుల ప్రగతిని పరిశీలించడానికి విచ్చేసిన ఆమె సోమవారం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో సమావేశమ య్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ఏపీలో తాను సందర్శించిన తొలి విశ్వవిద్యాలయం ఏయూ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ చూపుతూ గ్రామీణ ప్రాంతాలకు సైతం ఆంగ్ల భాషను చేరువ చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కొన్ని రోజుల క్రితం తాను ముఖ్యమంత్రిని కలవడం జరిగిందన్నారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయంలో జరుగు తున్న అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిని వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి వివరించారు. అమెరికా విశ్వవిద్యాల యాలతో అవగాహన ఒప్పందాలు చేసు కుని సంయుక్తంగా కోర్సుల నిర్వహణ దిశగా పనిచేస్తున్నామన్నారు. ఏయూ లోని ఇంక్యుబేషన్, స్టార్టప్‌లకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. స్టార్టప్ రంగంలో అమెరికా విశ్వవిద్యాలయాల విద్యార్థులతో, స్టార్టప్ సంస్థలతో కలసి పనిచేస్తామని వివరించారు. అమెరికన్ కార్నర్‌లో గత ఏడాది కాలంలో నిర్వహించిన కార్య క్రమాల సంచికను వీసీ బహూకరిం చారు. అనంతరం వర్సిటీ తరపున జెన్నిఫర్ లార్సన్‌ను సత్కరించారు.

అనంతరం అమెరికన్ కార్నర్‌ను జెన్నిఫర్ లార్సన్ సందర్శించారు. గ్లోబల్ వర్చువల్‌స్కూల్ ఇంగ్లీష్ ప్రోగ్రాంలో భాగంగా ఆంగ్ల భాషలో శిక్షణ పొందుతున్న విద్యార్థులతో ఆమె ముచ్చటించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అమెరికాలో విదేశీ విద్య అవకాశాలు,ఎంపిక విధానం తదితర అంశాలపై ప్రశ్నలు అడిగి, సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, పాలక మండలి సభ్యులు ఆచార్య జేమ్స్ స్టీఫెన్, పబ్లిక్ (మిగతా 2లో)

## జర్నలిస్ట్ వర్మకు సత్కారం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పాత్రికేయ రంగంలో విశిష్ట సేవలు అందించిన డాక్టర్.ఎమ్.ఆర్.ఎన్ వర్మకు డాక్టర్,ఎ. పి.జె.అబ్దుల్ కలాం ఎక్సలెన్సీ అవార్డ్ ప్రధానం చేయడం హర్షదాయకమని సెంచూరియన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య జి.ఎస్.ఎన్.రాజు అన్నారు సోమవారం ఎ. యు.ప్లాటినం జూబ్లీ గెస్ట్ హౌస్ లో జరిగిన అభినందన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉత్తరాంధ్ర జర్నలిస్టు ఫ్రంట్ అధ్యక్షులుగా సుపరచితులైన వర్మ ఎన్నో సేవ కార్యక్రమలు నిర్వహించారని కొనియాడారు. మరో ముఖ్య అతిధి నాగార్జున యూనివర్సిటీ మాజీ ఉపకులపతి ఆచార్య బాలమోహన్ దాస్ మాట్లాడుతూ ఒక జర్నలిస్టుగా వృత్తిని నిర్వహిస్తూ సేవా కార్యక్రమాలు పట్ల ఆసక్తి చూపడం ఆనందదాయకమ న్నారు. ఉత్తరాంధ్ర వృద్ధికై యు.జె.ఎఫ్.అధ్యక్షునిగా డాక్టర్.వర్మ చేసిన కృషిని గుర్తుచేశారు. భవిష్యత్ లో మరిన్ని సమాజహిత కార్యక్రమలు చేయాలని ఆకాంక్షించారు.

ఎ. యు.జర్నలిజం విభాగాధిపతి డాక్టర్.డి.వి.ఆర్.మూర్తి మాట్లాడుతూ జర్నలిస్టుల నైపుణ్యానికి శిక్షణా తరగతులు నిర్వహించడంలో వర్మ చూపిన చొరవను కొనియాడారు. అవార్డ్ గ్రహీత ఎమ్.ఆర్.ఎన్.వర్మ మాట్లాడుతూ భవిష్యత్ లో ఉత్తరాంధ్ర అభివృద్ధికై పాత్రికేయులుగా తమవంతు కృషిని మరింత ఉధృతం చేస్తామని అన్నారు. యు.జె.ఎఫ్ అధ్యక్షులుగా తాను నిర్వహించిన కార్యక్ర మాలకు సహకరించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

తిరుపతిలోని సంకల్ప సేవా సమితి ఆధ్వర్యంలో వర్మ కు డాకర్.ఎ. పి.జె.అబ్దుల్ కలాం (మిగతా 2లో)

## సర్దార్ కు ఘన నివాళులర్పించిన మాజీ ఉప రాష్ట్రపతి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ప్రభుత్వ అతిధి గృహం కూడలిలో జివిఎంసి కమిషనర్ పి. రాజాబాబుతో కలసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించు కొని జాతీయ ఐక్యతా దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని, ఆయన స్వాతంత్ర్య ఉద్యమానికి పట్టుదల, కార్యదీక్ష ఎంతో అవసరమని భావించి స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీతో పాల్గొన్నారని, ఆయన బ్రిటీష్ వారి గుండెల్లో నిద్రపోయేవారని, గుజరాత్ రైతుల కొరకు సత్యాగ్రహాన్ని నిర్వహించి నర్మదా నది నుండి రైతులకు నీరందించారని తెలిపారు. నేడు గుజరాత్ ఎంతో (మిగతా 2లో)

## సకాలంలో పనులు పూర్తి చేయాల్సిందే

### పనులపై స్పందించని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టండి



పాడేరు, (విశాఖ సమాచారమ్): పిఎంజిఎస్‌వై, ఎల్ డబ్ల్యు ఇ ఎ ఆర్ సి పి పథకాల కింద మంజూరైన పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. సోమవారం ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ యూనిట్ ఆద్వర్యంలో చేపట్టిన పనుల ప్రగతిని జిల్లా కలెక్టర్ తన చాంబర్ లో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సకాలంలో పనులు పూర్తి చేయని, పనులపై స్పందించని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టు లో పెట్టాలని, వారికి పెనాల్టీలు విధించాలని ఆదేశించారు. జిల్లాకు పి ఎం జి ఎస్ వై, ఎల్ డబ్ల్యు ఇ ఎ ఆర్ సి పి పథకాల కింద 73 పనులు మంజూరు అయ్యాయని, అందులో 17 పనులు పూర్తి కాగా 41 పనులు వివిధ స్థాయిలలో ప్రగతిలో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. కాగా ఆరు పనులకు సంబంధించి కొంత భాగం అటవీ ప్రాంతంలో ఉన్నందున అవసరమైన మంజూరులు పొందాలన్నారు. మిగిలిన తొమ్మిది (మిగతా 2లో)

## జివిఎంసిలో "స్పందన"కు 78 వినతులు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జివి ఎంసి ప్రధాన కార్యాలయంలో "స్పందన" కార్యక్రమంను నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జివిఎంసి కమిషనర్ పి రాజాబాబుతో కలసి ఉదయం 11.00 గంటల నుండి నిర్వహించారు.

**"స్పందన" కార్యక్రమంలో స్వీకరించిన 78 ఫిర్యాదులు:** "స్పందన" కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా స్వీకరించిన ఫిర్యాదులు రెండవ జోనుకు 11, మూడవ జోనుకు 12, నాలుగవ జోనుకు 8, అయిదవ జోనుకు 11, ఆరవ జోనుకు 22, ఏడవ జోనుకు 3, ఎనిమిదవ జోనుకు 6, మెయిన్ ఆఫీసునకు 5, మొత్తము 78 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో పరిపాలనా, అక్కౌంట్స్ & హార్టికల్చర్ విభాగానికి 2, రెవెన్యూకు 11, ప్రజారోగ్యానికి 4, టౌన్ ప్లానింగ్ కు 27, ఇంజినీరింగ్ కు 23, యుసిడికి 11 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిశీలింఛి ఈ ఫిర్యాదులను 03 రోజులలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని మేయర్, కమిషనర్ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు ఎ వి రమణి, వి. సన్యాసి రావు, ప్రధాన ఇంజినీరు (మిగతా 2లో)

## చింతలవీధిలో గృహ నిర్మాణ పనులు ప్రారంభం



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలందరికీ ఇళ్లు గృహ నిర్మాణ పథకం లో భాగంగా సోమవారం పాడేరు మండలం చింతలవీది గ్రామంలో స్థానిక సర్పంచ్ వంతాల సీతమ్మ ఆధ్వర్యంలో నూతన గృహ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు,

ముందుగా లబ్ధిదారులు అందరితో సమావేశం ఏర్పాటు చేసి గృహ నిర్మాణానికి సంబంధిచిన పలు అంశాలపై విరించడం జరిగింది, అలాగే ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా హౌసింగ్ పి,డి శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సాయి నవీన్, పాల్గొని లబ్ధిదారులకు పలు అంశాలపై అవగాహన కల్పించి సందేహాలు నివృత్తి చేశారు, ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏ,ఈ, వి,రాజుబాబు, వర్క్ ఇన్స్పెక్టర్ ఈశ్వరరావు, సచివాలయం ఇంజినీరింగ్ సహాయకులు అనిల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి దివాకర్, అలాగే వార్డు సభ్యులు, గ్రామ వాలంటీర్లు, అధిక సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభ భాయ్ పటేల్ కు ఘన నివాళలు అర్పించిన జిల్లా ఎస్పీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా ఎస్పీ గౌతమి శాలి నేతృత్వంలో రాష్ట్రీయ ఏక్తా దివాస్ ప్రతిజ్ఞ చేసిన జిల్లా పోలీసులు సర్దార్ వల్లభాయ్ పటేల్ 147వ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ గౌతమిశాలి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగాఎస్పీ మాట్లాడుతూ భారతదేశపు ఉక్కు మనిషి గా పిలువబడే సర్దార్ వల్లభాయ్ పటేల్ 147వ జయంతిని, దేశ ఐక్యతను పెంపొందించడం ,భారతదేశ చరిత్రకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి గురించి అవగాహన కల్పించడం ఈ వేడుక యొక్క ప్రధాన లక్ష్యం. అని తెలిపారు.అనేక రాచరిక రాష్ట్రాలను భారత యూనియన్‌లో చేరేలా చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషించిన భారతదేశ మొదటి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న జాతీయ ఐక్యత దినోత్సవం లేదా రాష్ట్రీయ ఏక్తా దివస్‌ను జరుపుకుంటామన్నారు. ఈ సందర్భంగా కార్యాలయం సిబ్బందిచే రాష్ట్రీయ ఏక్తా దివాస్ ప్రతిజ్ఞను చేయించారు కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం స్థానిక రింగ్ రోడ్డు వద్ద నిర్వహించిన త్రీ కే రన్ ను ఎస్పీ ప్రారంభించారు.

# వల్లభ భాయ్ పటేల్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉక్కుమనిషి సర్దార్ వల్లభ భాయ్ పటేల్ స్ఫూర్తితో దేశ సమైక్యతకు అందరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పిలుపునిచ్చారు. సర్దార్ పటేల్ 147 వ జయంతిని పురస్కరించుకొని సోమవారం ఎన్ టి ఆర్ స్టేడియం లో ఆయన ఫిట్ ఇండియా యూనిటీ రన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు శరీర దారుఢ్యం ముఖ్యమని అదేవిధంగా మనోధైర్యం కూడా ఉండాలన్నారు.

భార్య చనిపోయిన విషయం తెలిసి కూడా కోర్టులో వాదన కొనసాగించడం పటేల్ మనో నిబ్బరానికి నిదర్శనం అన్నారు. మనదేశంలో వివిధ మతాలు వివిధ జాతులు ఉన్నప్పటికీ అందరం కలిసి జాతీయ సమైక్యతతో ఉన్నామన్నారు.

యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం మూడవ ఎడిషన్ 'ఫిట్ ఇండియా ఫ్రీడమ్ రన్ 3.0' అక్టోబర్ 2న స్వచ్ఛభారత్ అభియాన్ తో మొదలై నేడు జాతీయ ఐక్యత దినోత్సవం తో ముగిసిందని జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి ఎం. సూర్యారావు తెలిపారు. ఈ రన్ అనకాపల్లి నాలుగు రోడ్ల జంక్షన్ వరకు జరిగింది. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అనకాపల్లి జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, డీఈవో లింగేశ్వర రెడ్డి డిఎంహెచ్వో డాక్టర్ హేమంత్ జొన్నాడ శ్రీనివాస్ బోర్డు డైరెక్టర్ శాప్, పి.డి., పి.ఈ.టి. లు, జిల్లా క్రీడాశిక్షకులు, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ సిబ్బంది క్రీడాకారులు పాల్గొన్నారు.

## శివాలయాల్లో కార్తీక శోభ

### భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సోమవారం పట్టణంలోని శైవ ఆలయాలు అన్ని శివనామ స్మరణతో మార్మోగాయి. కార్తీక మాసం మొదటి సోమవారం కావడంతో వేకువ జాము నుండి భక్తులు పట్టణంలోని భోగ లింగేశ్వర స్వామి ఆలయం, సిద్ధ లింగేశ్వర స్వామి శ్రీ కాశీ విశ్వేశ్వర , శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయాలకు తరలివెళ్లి స్వామివారికి పూజలు సమర్పించారు. భక్తుల తాకిడితో ఆలయాలన్ని కిటకిటలాడాయి. మహిళా భక్తులు ధ్వజస్తంభం వద్ద దీపారాధన లు చేశారు. ఆలయాల వద్ద భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీలు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు.

# ఐరన్ మ్యాన్ ఆఫ్ ఇండియా-రన్ ఫర్ యూనిటీ కోసం నివాళి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని మరియు జాతీయ సమైక్యత మరియు జాతి కోసం సేవ చేయాలనే అతని ఉన్నతమైన మిషన్‌కు అనుగుణంగా, వాల్తెయిర్ డివిజన్ ఈ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలను గుర్తు చేస్తూ జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని జరుపుకుంది.

ఈ సందర్భంగా వాల్తెయిర్ డివిజన్ 'రన్ ఫర్ యూనిటీ'ని నిర్వహించింది. డివిజనల్ రైల్వే మేనేజర్ అనూప్ సత్పతి నేతృత్వంలో డిఆర్ఎం కార్యాలయం నుండి విశాఖపట్నం రైల్వే స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. రన్ ఫర్ యూనిటీలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, క్రీడాకారులు, స్కౌట్స్ & గైడ్స్, సివిల్ డిఫెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డిఆర్ఎం మాట్లాడుతూ మొదటి డిప్యూటి శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్. భారతదేశం యొక్క ఏకీకరణకు భారతదేశ ప్రధాన మంత్రి మరియు భారత కేంద్ర హోం మంత్రి ఘనత వహించారు మరియు మనందరికీ మన దేశం యొక్క ఐక్యత, సమగ్రత మరియు భద్రతకు అసలైన మరియు సంభావ్య బెదిరింపులను తట్టుకునేలా స్వాభావిక బలం మరియు ఆత్మను పునరుద్ఘాటించే అవకాశాన్ని అందించారు. మన దేశం.

సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన తర్వాత, జాతీయ ఐక్యత దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) నాడు డిఆర్ఎం చేతన్ కుమార్ చేత అన్ని శాఖల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రతిజ్ఞ చేయించారు. డివిజన్‌లోని వివిధ యూనిట్లలో సమగ్రతా ప్రతిజ్ఞ, ఐక్యతా పరుగు కూడా నిర్వహించారు.

ADRM (infra) సుధీర్ కుమార్ గుప్తా, ADRM (ఆపరేషన్స్) మనోజ్ కుమార్ సాహూ, సీనియర్ డివిజనల్ పర్సనల్ ఆఫీసర్ RNA పరిదా మరియు ఇతర శాఖల అధికారులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పంచాంగం

మంగళవారం 1-11-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం శరదృతువు
కార్తీక మాసం

తిథి : అష్టమి రా. 11.06
నక్షత్రం : శ్రవణం రా. 02.53
వర్జ్యం : ఉ. 08.01 ల 09.31



సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607

## అయ్యప్ప స్వామి భక్తులకు నిత్య అన్నదానం



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 10 వ వార్డు , ఇందిరా నగర్ శ్రీ దశరథ రామాలయం నందు శ్రీ మణికంఠ మిత్ర బృందం ఆధ్వర్యంలో సోమవారం అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదాన ప్రసాదాన్ని ప్రారంభించారు . స్వామి భక్తులకు ప్రతిరోజూ మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అయ్యప్ప స్వామి భక్తులు అందరూ విచ్చేసి ప్రసాదాన్ని స్వీకరించవలసిందిగా శ్రీ మణికంఠ మిత్ర బృందం సభ్యులు కోరారు . అన్నదానం కార్యక్రమానికి విరాళాలు అందించాలనుకునే భక్తులు మణికంఠ మిత్రబృందం వారిని సంప్రదించాలని కోరారు .ఈ కార్యక్రమంలో మణికంఠ మిత్ర బృందం సభ్యులు వి. శ్రీనివాస్ , ప్రసాద్ , నింగిబోతు శ్రీను ,బి .ఆర్. కె నాయుడు,రమేష్, వాసు అయ్యప్ప స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరిలోవలో కిటకిటలాడిన శివాలయాలు




**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** ఆరిలోవ లో వెలసియున్న శ్రీ బాలా త్రిపురసుందరి సహిత మమ మల్లేశ్వరస్వామి ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్తీక మాసం సందర్భంగా శివాలయాల్లో వేకుమజాము నుంచి నాదస్వర వాయిద్యాలు మధ్య పూజలు జరిపారు. శివారు గ్రామాల నుంచి భక్తులు పాల్గొని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు . హనుమంతువాక ,పెద గదిలి , విశాలాక్షినగర్ తదితర ప్రాంతాల్లో భక్తులతో శివాలయాలు కిటకిటలాడాయి . భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ ప్రతినిధులు పర్యవేక్షించారు.

## 11వ వార్డు సచివాలయంలో పూజలు నిర్వహించిన నగర మేయర్



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 11 వ వార్డు ఆరిలోవ కైలాష్ నగర్ లో కార్తీక మాసం మొదటి సోమ వారం పరమేశ్వరుని కుటుంబ సమేతంగా దర్శించుకున్న మహ విశాఖ నగర మేయర్ శ్రీ గొలగాని హరి వెంకట కుమారి శ్రీనివాస్ ,గ్రామ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ వరహాల లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న హైకోర్టు జడ్జి



**సింహచలం, (విశాఖ సమాచారమ్):** ఆనర్ బుల్ శ్రీ జస్టిస్ డి వెంకటరమణ జడ్జి హైకోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికి ముందుగా కప్పస్తంభం ఆ లింగనం బేడా ప్రదక్షిణ స్వామివారి దర్శనము అనంతరము వేద పండితులచే వేద ఆశీర్వచనం చేయించి ఆలయ అధికారులు స్వామి వారి ప్రసాదాలను అందించారు.

# (మొదటి పేజీ తరువాయిలు)

### ప్రగతి అంటే అందమైన అంకెల రూపం కాదు.. వాస్తవంగా చూపాలి

చేయాల్సి అవసరం ఉంది. ప్రగతి లక్ష్యాల సాధనపై ప్రతి నెల రోజులకోసారి వివరాలు నమోదు కావాలి. ఆర్టిఫియల్ ఇంటెలిజెన్స్ లాంటి సాంకేతికతను వాడుకోవాలి. పిల్లలు బడి మానేశారన్న మాట ఎక్కడా ఉండకూడు. డ్రాప్‌అవుట్స్ అన్న మాట ఎక్కడా వినిపించకూడదు. సచివాలయాల వారీగా, వాలంటీర్ల వారీగా పర్యవేక్షణ చేయాలి. ఎప్పటికప్పుడు దీనిపై దృష్టిపెట్టాలి. ఎక్కడైనా డ్రాప్‌అవుట్ జరిగిన ఘటన తెలిస్తే.. వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలి. క్రమం తప్పకుండా విద్యార్థుల హాజరును పరిశీలించాలి. పిల్లలు ఎవరైనా వరుసగా 3 రోజులు స్కూలుకు రాకపోతే కచ్చితంగా మూడోరోజు ఇంటికివెళ్లి ఆరాతీయాలి. పిల్లలు స్కూలుకు రాకపోతే కచ్చితంగా ఎస్ఎంఎస్‌లు పంపాలి. ఇది కచ్చితంగా జరిగేలా చూడాలి.

కళ్యాణమస్తుకోసం నిర్దేశించిన అర్హతలు బాల్యవివాహాల నివారణ, అక్షరాస్యత పెంపుకోసం తోడ్పాటు నందిస్తాయి. వధూవరుల కనీస విద్యార్హత పదోతరగతిగా నిర్ణయించాం, అంతేకాదు పెళ్లికూతురు కనీస వయస్సు 18 ఏళ్లు, పెళ్లికొడుకు కనీస వయస్సు 21 సంవత్సరాలను పాటించాలని చెప్పాం. అలాగే.. ఎస్డీజీ లక్ష్యాల్లో పర్యావరణం, పరిశుభ్రత అంశాలపై కూడా దృష్టి పెట్టాలి. గ్రామాల్లో పారిశుద్ధ్యం, పరిశుభ్రత, వాయు కాలుష్యం నివారణ, రక్షిత తాగునీరు అంశాలపైకూడా దృష్టిపెట్టాలి. విద్యారంగం సహా వివిధ రంగాల్లో అమలు చేస్తున్న సంస్కరణలు వలన రానున్న రోజుల్లో మంచి ఫలితాలు వస్తాయి.

విద్యారంగంలో మనం చేపట్టిన సంస్కరణలు అన్నవి గొప్ప భవిష్యత్తు తరాలను అందిస్తాయి. ఇంగ్లిషుమీడియం సహా మనం తీసుకొచ్చిన అనేక సంస్కరణలు అమలుద్వారా పరిస్థితులను మార్చాలన్న మహాయజ్ఞాన్ని ప్రభుత్వం చేపట్టింది. ఒక ప్రక్రియ ప్రారంభమైంది. దీన్ని అమలు చేసుకుంటూ మనం ముందుకెళ్తున్నాం. వీటి ఫలితాలు అన్నవి..మంచి భవిష్యత్తు తరాలుగా సమాజానికి అందుతాయి. ఇంగ్లిషు మాధ్యమానికి వ్యతిరేకంగా కొన్ని పత్రికలు నిరంతరం కథనాలు రాస్తున్నాయి. వారి పిల్లలు మాత్రం ఇంగ్లిషుమీడియంలో చదుకోవాలి, పేదవాళ్ల పిల్లలు మాత్రం ఇంగ్లిషు మీడియంలో చదవకూడదన్న వారి వైఖరిని పదేపదే బయటపెడుతున్నారు. పేదవాళ్ల పిల్లలకు ఇంగ్లిషు మీడియంలో చదువులు అందకూడదన్నది వారి ధ్యేయంగా కనిపిస్తోంది. ఇవాళ ప్రభుత్వం చేపట్టిన యజ్ఞం కొనసాగుతుంది. స్కూళ్ల నిర్వహణలో ఉత్తమ విధానాలు పాటించడం ద్వారా నాణ్యమైన చదువులు ఉచితంగా అందుతాయి. దీనివల్ల చదువుల కోసం చేస్తున్న ఖర్చు భారం నుంచి ఆయా కుటుంబాలు ఉపశమనం పొందుతాయి. అంతిమంగా ప్రభుత్వ ఉద్దేశం, లక్ష్యం నెరవేరుతుంది అని ఆయన పేర్కొన్నారు.

ఈ సమీక్షా సమావేశానికి సీఎస్ సమీర్ శర్మ, ఆర్థికశాఖ స్పెషల్ సీఎస్ ఎస్ఎస్ రావత్, గ్రామ వార్డు సచివాలయాల శాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, పాఠశాల విద్యాశాఖ స్పెషల్ సీఎస్ బుడితి రాజశేఖర్, వైద్య, ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎం టి కృష్ణబాబు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, మహిళా, శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ముద్దాడ రవిచంద్ర, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

### ఆంగ్లభాషను అందరికీ చేరువ చేయడం అభినందనీయం

డిప్లమసీ ఆఫీసర్ జోనాథన్ ఓర్, కల్చరల్ ఎఫైర్స్ స్పెషలిస్ట్ జోయ్ క్రిష్టోఫర్, ప్రిన్సిపాల్స్ కె.శ్రీనివాస రావు,వి.విజయలక్ష్మి ఎస్.కె భట్టి, టి.శోభశ్రీ, డీన్‌లు ఎన్.కిషోర్ బాబు, కె.బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

### జర్నలిస్ట్ వర్మకు సత్కారం

ఎక్సలెన్సీ అవార్డ్ ప్రధానం చేయడాన్ని అభినందిస్తూ జరిగిన కార్యక్రమంలో ప్రొఫెసర్ ఏ.శ్యాం,సమాచార శాఖ ఆర్.జె.డి.మణిరామ్,బొమ్మన సత్యరాజ్ కుమార్, వి.జె.ఎఫ్.అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు ,సీనియర్ జర్నలిస్టులు శశాంక్ మోహన్,కె. రాము, ఎన్.నాగేశ్వరావు,పి. సత్యనారాయణ, ఎన్. శ్రీనివాస్,డి.శివకుమార్ రెడ్డి , డి.హరనాథ్, ఎస్.వి.బి.కుమార్, బి.రవికాంత్, కె.చక్రవర్తి, నాగరాజు పట్నాయక్,,మధు గోపాల్,దాడి రవికుమార్,ఎస్ కనకారావు, ఎస్ అరుణ్ కుమార్,తదితరులు పాల్గొని డాక్టర్.వర్మను సత్కరించి అభినందించారు

### సర్దార్ కు ఘన నివాళులర్పించిన మాజీ ఉప రాష్ట్రపతి

సస్యశ్యామలంగా వుందంటే ఆయన చలువేనని దానిని పురష్కరించుకొని గుజరాత్ లో ఆయనకు స్ఫూర్తిగా పెద్ద విగ్రహాన్ని నెలకొల్పడం జరిగిందని తెలిపారు. దేశ భద్రత కొరకు ఏర్పాటువాదం, ఉగ్రవాదం అనిచివేయాలని అదే మనం ఆయనకు ఇచ్చే గౌరవమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ వై. శ్రీనివాస రావు, జోనల్ కమిషనర్లు చక్రవర్తి, విజయలక్ష్మి, జివిఎంసి అధికారులు, సిబ్బంది, పలువురు బిజెపి కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### సకాలంలో పనులు పూర్తి చేయాల్సిందే

పనులు పూర్తిగా అటవీ క్లియరెన్సీసుకోవలసి ఉన్నందున త్వరగా తగు ప్రతిపాదనలు పొంది త్వరగా అనుమతులు పొందాలని ఆదేశించారు. ప్రతి పనికి సంబంధించి ఆయా డిఇఇ, ఎఇఇలతో కూలంకషంగా చర్చించిన కలెక్టర్ సంబంధిత ప్రతి కాంట్రాక్టర్ ను పిలిచి వ్యక్తిగతంగా చర్చించి తగు సూచనలు జారీ చేసారు. అందుబాటులో లేని కాంట్రాక్టర్లకు ఫోన్ చేసి పనుల పూర్తికి సమయాన్ని నిర్దేశించారు. అదేవిధంగా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని, పనులు ఆలస్యమైతే సహించేది లేదని హెచ్చరించారు. బిల్లుల చెల్లింపుకు సమస్య లేదని, పని పూర్తి చేసిన వెంటనే బిల్లుల చెల్లింపుకు చర్యలు తీసుకుంటామని తెలిపిన కలెక్టర్ ముఖ్య కార్యదర్శికి సైతం ఫోన్ చేసి నిధుల మంజూరుకు హామీ పొందారు. ఇప్పటికే గత 15 రోజులుగా వర్షాలు ఆగిపోయాయని, ఐనప్పటికీ పనులు ప్రారంభించక పోవటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్త పరిచారు. వర్షాల వలన ఆగిన పనులు ఒక వారం లోగా తిరిగి ప్రారంభించకపోతే కాంట్రాక్టు రద్దు చేస్తామని హెచ్చరించారు. పనులను ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తామని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రోడ్లు, వంతెనల పనులు సకాలంలో నాన్యవంతంగా పూర్తి చేయాలని ఆశిన్నారు. క్షేత్ర స్థాయిలో సర్పంచ్లు అనేక మార్లు ఒత్తిడి చేస్తున్నందున పరిస్థితి అర్థం చేసుకోవాలన్నారు.

ఈ సమీక్షలో పిఐయు కార్య నిర్వాహక ఇంజనీర్ కే. లావణ్య కుమార్, డిఇఇలు పి మధు, బి రవికుమార్, ఐ కళ్యాణ్, ఈశ్వర రావు, ఎఇఇలు, కాంట్రాక్టర్లు శేషారెడ్డి, పేరా రెడ్డి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

### జివిఎంసిలో "స్పందన"కు 78 వినతులు

రవికృష్ణ రాజు, సిసిపి సురేష్, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రి, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ వాసుదేవ రెడ్డి, సెక్రెటరి పి. నల్లనయ్య, ఎడి(హార్టికల్చర్) ఎం. దామోదర రావు, డిఇఓ శ్రీనివాస్, ఎఫ్.ఎ & ఎ.ఓ మల్లికాంబ, డిపిఓలు ఫణిరాం, చంద్రిక, పర్యవేక్షక ఇంజనీర్లు, టౌన్ ప్లానింగ్, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వి-శాఖ సమాచారమ్

మంగళవారం 1-11-2022


## సుఖం...!

ప్రతి మనిషీ- జీవితంలో సుఖంగా ఉన్నాడా ??

అసలు సుఖం అంటే ? మనసుకు శాంతి అన్నా, సుఖం అన్నా ఒక్కటేనా ? జీవితంలో డబ్బు ఉంటే.... సుఖం ఉన్నట్లేనా ? డబ్బు ఉన్న ప్రతి ఒక్కరూ మానసిక శాంతి అనుభవిస్తున్నారా ?

జీవితం ఎంత చిత్రం, విచిత్రం? "ఏమి లేనపుడు కడుపుకు.... ఇంత కూడు చాలు అనిపిస్తూ..... తరువాత కాస్త గొంగళి, తర్వాత ఉండేదానికి కాస్త గూడు అనీ..,ఇంతవరకువచ్చి తృప్తిగా ఉన్నామూ, లేదే. ?

ఇంకా,ఇంకా ఎదగాలి! ఎదిగావు..!! ఇంకా డబ్బు సంపాదించాలి !

సంపాదించావు ..! నా పిల్లలు లగ్జరీగా పెరగాలి !! పెరిగారు .. !!! పెద్ద భవంతులు కావాలి! కొన్నావు .. !! నా పరపతి పెరగాలి ! పెరిగింది .. !! అయినా ఇంకా ఏదో..... ఏమిటి ఆ ఏదో . ? ఏదో తెలియని అసంతృప్తి! ఎందుకు అంటే ........ ఏమో ....... ?

ప్రతి మనిషికి...., ప్రతి మనసుకు.... ఎన్ని కథలు మరెన్ని వ్యథలు ..?

కథ.. కథ.. మాటున దాగిన... కన్నీటి చెలమలు ఎన్నో... ఎన్నెన్నో ... !

డబ్బు ఉంటే ఆరోగ్యం ఉండక ... ఆరోగ్యం ఉంటే డబ్బు ఉండక ... భార్యా భర్తల గొడవలు .. , పిల్లలు మాట వినటంలేదని వేదన..., ఉద్యోగం... , వ్యాపారం..., పెళ్లి , ఇల్లు , వాకిలి..., ఇలా ఎన్నో ఎన్నెన్నో ... ఎన్నో కథలు విని .. కలత పడిన మనసు ప్రశ్నిస్తుంది ....

'అసలు సుఖంగా ఉన్నవారు ఉన్నారా? సుఖం అంటే ఏమిటి ? '

అవును సుఖం అంటే ఏమిటి.. ?

శాంతి అంటే ఏమిటి ?

శాంతి ఎక్కడ దొరుకుతుంది ?

నీకు నచ్చిన విధంగా ... నీ మనసు మెచ్చిన విధంగా జరిగిన ఏ విషయమైనా నీకు సంతోషం అనిపిస్తే అదే సుఖం ... !

నీకు నచ్చని ఏ సంఘటన జరిగినా , అది దుఃఖం అనుకుంటావు ... !

అంటే సుఖం అయినా దుఃఖం అయినా నీ మనసులో కలిగే భావాలే...!

ఆ భావనకు అతీతంగా స్థిమితంగా జీవించ గలిగితే.... స్థిత ప్రజ్ఞతే .... !!

ఈ స్థితికి మనసును ఎలా తీసుకు వెళ్ళాలి ... ?

'నేనే.. ఈ మేను..!'అనుకున్నంతవరకు యెద చీకటేగా...! '' కంటిలో నలుసులా కుదుట పడనీయదు ...

ఇక్కడ నేను అతిథిని మాత్రమే ...!

నాలుగు రోజుల అతిథిని మాత్రమే... !! 'ఇది నాది కాదు కాదు..కానే కాదు...!!!' అనే స్పృహ...

పరుగులు తీస్తున్న అరిషడ్వర్గాలను 'సత్యం' అనే అంకుశంతో నిత్యం... ఒక్కమారు స్పృశిస్తే ....

సత్యం బోధపడుతుంది .. !

సాక్షిగా నీ చూపు నిలబడుతుంది ...!!

డబ్బు, సిరులు, సంపదలు....

మేనికి సుఖాన్ని ఇస్తాయి కానీ... మనసుకు శాంతిని, ప్రశాంతతని ఇవ్వలేవు.

మనసుకు శాంతి మాత్రం. మరణం లేని 'మీరు .... మీరేన'ని గ్రహించిన క్షణం మాత్రమే ... !

లోకా సమస్తా సుఖినోభవన్తు!

సమయం గడిచిపోయింది,

ఎలా గడిచిందో తెలియదు,

జీవితమనే..పెనుగులాటలో..... వయసు గడిచిపోయింది లితెలియకుండానేలి.

భుజాలపైకి..ఎక్కే పిల్లలు భుజాలదాక వచ్చేశారు. తెలియనేలేదు..

అద్దె ఇంటి నుండి చిన్న గా మొదలైన జీవితం. ఎప్పుడు మన లిస్వంత ఇంట్లో కి వచ్చామో తెలియదు.

ఆయాసంతో సైకిల్ పెడల్ కొడుతూ.. కొడుతూ... .కారు లో తిరిగే స్థాయి కి ఎప్పుడొచ్చామో తెలియదు.

ఒకప్పుడు తల్లిదండ్రుల బాధ్యత మాది.కానీ,ఇప్పుడు నాపిల్లలకు నేను బాధ్యత గా మారాను.లిఇది కూడా ఎలా జరిగిందో తెలియదు.

ఒకప్పుడు పగలు కూడా హాయిగా నిద్ర పోయే వారం..

కానీ..ఇప్పుడు నిద్ర రాని రాత్రులు ఎన్నో.. లిఇది కూడా ఎలా జరిగిందో తెలియదులి.

ఒకప్పుడు నల్లని కురులను చూసుకొని గర్వంగా వగలు పోయే వాళ్ళం.. లిఅవన్నీ ఎప్పుడు తెల్లగా మారాయో తెలియదులి.

ఉద్యోగం కోసం తిరిగి తిరిగి .. ఎన్నో కష్టాలు పడ్డాం. ఎప్పుడురిటైర్అయ్యామో..తెలియనేలేదు.

పిల్లల కోసం ప్రతిదీ అని ఎంత తాపత్రయం పడ్డామో... లివాళ్ళు ఎప్పుడు దూరంగా వెళ్లి పోయారో తెలియదు.

రొమ్ము విరుచుకొని అన్నదమ్ముల,అక్కచెల్లెండ్ల మధ్య గర్వంగా నడిచే వాడిని, ఎప్పుడు వాళ్ళు అందరూ...దూరమయ్యారో తెలియదు.

ఇప్పుడే ఆలోచిస్తున్నాను..నా కోసం.. నేను అనే ఈ నా శరీరం కోసం ఏమైనా చేసుకోవాలని.. కానీ.. లిశరీరం సహకరించడం లేదు.

ఇవన్నీ..జరిగి పోయాయి.. కానీ, కాలం ఎలాగడిచిందో.. తెలియనేలేదు.

విశ్లేషణ: ఇప్పుడేమో - తెలిసిన వాళ్ళు, పెద్ద వాళ్ళు... అసలు ఈ శరీరమే నీది కాదు.

ఇది నీకు దేవుడు యిచ్చిన అద్దె ఇల్లు. ఈ శరీరానికి అసలు యజమాని ఆయనేనట - అని అంటున్నారు.

# పరిపాలన రాజధానికై చోడరవరంలో భారీ ర్యాలీ



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** విశాఖ పరిపాలన రాజధాని కావాలని మూడు రాజధానులు వద్దు ఒకే రాజధాని ముద్దు, సుపరిపాలన లక్ష్యంగా విశాఖలో పరిపాలన రాజధాని ఏర్పాటు చేయాలని జేఏసీ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో చోడవరం స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ సారధ్యంలో పలు విద్యార్థి సంస్థల విద్యార్థిని విద్యార్థులు భారీ ర్యాలీ చేపట్టారు, ఈ కార్యక్రమాన్ని ముందుగా శివాలయం ప్రాంగణంలో స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ సారధ్యంలో ముఖ్యఅతిథిగా అనకాపల్లి ఎంపీ బి సత్యవతి సమక్షంలో విద్యార్థి బేరి కార్యక్రమం ప్రారంభించారు, ఈ కార్యక్రమం ఉద్దేశించి స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ విశాఖ పరిపాలన రాజధానిగా ఏర్పాటు చేయాలని పాలన వికేంద్రీకరణ సపరిపాలన అందించడమే లక్ష్యంగా ఒక ఉన్నతమైన ఆశయంతో రాజకీయ కోణంలో కాకుండా సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆశయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కంకణం కట్టుకున్నారని దీనికి మనం అంతా అన్ని వర్గాల ప్రజలు విద్యార్థి సంఘాలు ఐకమత్యంతో సమన్యాయంతో, చైతన్యంతో దృఢ సంకల్పంతో విశాఖ పరిపాలన రాజధానిగా నిర్మాణం చేపట్టేందుకు అందరూ భాగస్వాములు అవ్వాలని దీనికి పూర్తి మద్దతు కావాలని అకాంక్షిస్తున్నాను ఈ భారీ ర్యాలీలో వైసిపి నాయకులు, పలు స్వచ్ఛంద సంస్థలు నాయకులు ఆర్కు ప్రసాదు వైసిపి పార్టీ శ్రేణులు తదితర కార్యకర్తలను ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శిక్షణా కేంద్రాలతో యువతకు ఉపాధి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించేందుకు ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలననుసరించి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో నైపుణ్య అభివృద్ధి కేంద్రాలను (స్కిన్ డెవలప్మెంట్ సెంటర్స్) ఏర్పాటు చేస్తున్నట్లు పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. రేబాక పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటుచేసిన నైపుణ్య అభివృద్ధి కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం సెంటర్లో ఒక పూట 60 మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారని, త్వరలోనే రెండు పూటలా రెండు బ్యాచ్ లకు శిక్షణ తరగతులు నిర్వహిస్తారని చెప్పారు. మూడు నెలల శిక్షణ అనంతరం వివిధ పారిశ్రామిక సంస్థల్లో ప్లేస్ మెంట్ చూపిస్తారని చెప్పారు. విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రపంచంలోనే అత్యంత నైపుణ్యం గల యువత మనదేశంలోనే అందులో ఎక్కువగా మన తెలుగువారే ఉన్నారని వెల్లడించారు. అమెరికాలో ఉద్యోగం పొందిన భారతీయుల్లో 40% తెలుగు వారే ఉన్నారన్నారు. ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాల్లో మన యువత ముందు ఉంటున్నారని అద్భుతాలు సాధిస్తున్నారని ఆయన ప్రశంసించారు. గ్రామీణ యువతకు తగిన ప్రోత్సాహం అవకాశాలు కల్పించినట్లయితే అద్భుతాలు సృష్టిస్తారని చెప్పడానికి అనేక ఉదాహరణలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీ డాక్టర్ బి వి సత్యవతి జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, ఎంపీపీ గొర్లి సూరిబాబు, దంతులూరి దిలీప్ కుమార్, మందపాటిజానకి రామరాజు రేపాక సర్పంచ్ మార్టూరు సన్యాసమ్మ, కోఆర్డినేటర్ చాముండేశ్వరరావు సిబ్బంది నాయకులు పాల్గొన్నారు.

# అనకాపల్లి జిల్లాలో పారిశ్రామిక రంగం పరుగులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కోడూరులో ఏర్పాటు చేయబోయే ఇండస్ట్రియల్ పార్క్, ఆటోనగర్ లతో అనకాపల్లి జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి పరుగులు పెట్టబోతోందని పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. ఆయన అనకాపల్లి మండలం కోడూరు గ్రామంలో ఇండస్ట్రియల్ పార్కు కు భూమి పూజ చేశారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ త్వరలోనే అనకాపల్లి జిల్లా పారిశ్రామిక అభివృద్ధిలో రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానాన్ని ఆక్రమించనున్నదని చెప్పారు.60 ఎకరాల లో ఎం.ఎస్.ఎం. ఈ. పార్క్, 75 ఎకరాల్లో ఆటోనగర్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఆటోనగర్ నుంచి అనకాపల్లి-ఆనందపురం జాతీయ రహదారిని కలుపుతూ 60 అడుగుల రోడ్డును ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లాలో ఇప్పటికే అచ్యుతాపురం, లంకెలపాలెం ప్రాంతంలో ఉన్న భూమి తో పాటు విశాఖ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ లో ఎక్కువ భాగం జిల్లాలోనే ఉంటుందన్నారు. చిన్న సూక్ష్మ మధ్యతరహా పరిశ్రమలను అభివృద్ధి చేసేందుకు కోడూరు లేఅవుట్ లో ఏ59-47సెం. భూమిని 300 చ.మీ., నుండి 1500 చ.మీ. విస్తీర్ణం గల 250 స్థలాలుగా అభివృద్ధి చేసేందుకు రూ.40.57 లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. వీటిలో 40 ప్లాట్లు ఎస్సీ, 16 ప్లాట్లు ఎస్టిలకు కేటాయించామన్నారు. జిల్లాలో మొత్తం పారిశ్రామిక ప్రాంతంలో సుమారు 7 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధికి మరో 40 ఎకరాలను ఇచ్చేందుకు రైతుల ముందుకు వచ్చినట్లు తెలిపారు.అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బి వి సత్యవతి మాట్లాడుతూ మంత్రి అమర్నాథ్ చొరవతో జిల్లాలోని యువత కలలు నిజమవుతున్నాయన్నారు. అనకాపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి మోడల్ గా ఆయన తీర్చిదిద్దుతున్నారన్నారు. 75% ఉద్యోగాలు స్థానికులకే ఇస్తారని చెప్పారు. జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధితో పాటుగా ఐటిఐ పాలిటెక్నిక్ కళాశాలల్లో నైపుణ్య అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. వీటిని పరిశ్రమలతో అనుసంధానం చేయడం జరిగింది అన్నారు. అనంతరం ఇండస్ట్రియల్ పార్కు సేకరించిన భూమికి సంబంధించిన రైతు గొర్లె తాతారావు చనిపోయినందున వారి కుటుంబానికి రూ.కోటి 4 లక్షల చెక్కును మంత్రి అందజేశారు. ఈ సమావేశానికి అనకాపల్లి ఎంపీపీ గొ ర్లి సూరిబాబు అధ్యక్షత వహించగా వైస్ జెడ్ పి పి బి.వరాహ సత్యవతి, ఎమ్మెస్ ఎం ఇ డైరెక్టర్ నదియా ఆర్డిఓ ఏ.చిన్నికృష్ణ, ఐఐసీ జోనల్ మేనేజర్ త్రినాథ్, డి దిలీప్ కుమార్, ఎం జానకి రామరాజు సర్పంచ్ సేనాపతి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి టెన్నికోయిట్ పోటీలను ప్రారంభించిన కార్పొరేటర్లు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయిటెన్ని కోయిట్ పోటీలను జీవీఎంసీ కార్పొరేటర్ లు జాజుల లక్ష్మి ప్రసన్నలక్ష్మి, మందపాటి సునీత బుధవారం ప్రారంభించారు. అనకాపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవీఎంసీ హైస్కూల్లో నిర్వహిస్తున్న పోటీల సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం రాజలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ క్రీడాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని కావలసిన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం నుండి క్రీడలకు మంచి ప్రోత్సాహం అందుతుందని క్రీడాకారులు క్రీడ నైపుణ్యాన్ని పెంచుకోవడానికి కృషి చేయాలని కోరారు. క్రీడాభివృద్ధి అధికారి సూర్యారావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడాభివృద్ధి సంస్థ ద్వారా టెన్నికాయిట్ క్రీడాకారులకు వైయస్సార్ క్రీడా నగదు పురస్కారాలు రాష్ట్రంలో అత్యధికంగా అందుకున్నారని అతి త్వరలో జిల్లా కలెక్టర్ సారథ్యంలో క్రీడా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంత చక్కగా నిర్వహించడానికి అత్యధిక క్రీడాకారులు పాల్గొనడానికి కారణమైన వ్యాయామ ఉపాధ్యాయులకు ఆంధ్రప్రదేశ్ టెన్నికాయిట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కే ఎస్ వి సత్యనారాయణ తెలిపారు. ఈ పోటీలలో అనకాపల్లి జిల్లాకు చెందిన ఏడు నియోజకవర్గాల నుంచి 14 సంవత్సరాల లోపు బాలబాలికలు అలాగే 17 సంవత్సరాల లోపు బాల బాలికలు పాల్గొన్నారు వారికి ఉచిత భోజన సదుపాయాలను ఏర్పాటు చేశారు ఈ పోటీల నుండి అనకాపల్లి జిల్లా టెన్ని కోయిట్ క్రీడాకారులనుఎంపిక చేసి అతి త్వరలో జరగబోవు జోనల్ స్థాయి (ఉమ్మడి జిల్లా) టెన్నికాయిట్ పోటీలు లలో పాల్గొనే క్రీడాకాలని ఎంపిక చేస్తారని వ్యాయామ ఉపాధ్యాయుడు జి రాజు తెలియజేశారు స్కూల్ గేమ్స్ సెక్రెటరీ శేఖర్ సహాయ కార్యదర్శి దాడిశ్యాం, పిఈటి అసోసియేషన్ అధ్యక్షుడు కేఎం నాయుడు సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయుడు వీరభద్రరావు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ తులసి తదితరులు పాల్గొన్నారు.

# 74 వ వార్డులో 20 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 74 పరిధి బీసీ రోడ్డు ఏక్యూజే కళ్యాణమండపం ప్రాంగణంలో సుమారు 20 లక్షల రూపాయల వ్యయంతో ఇంటర్ లాకింగ్ పేపర్ బ్లాక్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి పాల్గొని ఆ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డితో కలిసి శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ వార్డు అభివృద్ధిలో భాగంగా 20 లక్షల రూపాయలతో ఈ ఇంటర్ లాకింగ్ పేపర్ బ్లాక్ లను నిర్మించడం జరుగుతోందని చెప్పేరు. వార్డులో మిగిలిన అభివృద్ధి పనులు కూడా యుద్ధ ప్రాతిపదికలో పూర్తి చేయడం జరుగుతుందని కార్పొరేటర్ వంశీ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో 66 వ వార్డు కార్పొరేటర్ మహమ్మద్ ఇమ్రాన్, షఫీ, పెదిరెడ్ల ఈశ్వరరావు, మదీనావల్లి బాషా, ఇర్ఫాన్, ముస్లిం మైనారిటీ పెద్దలు, దేముడు బాబు తదితరులు పాల్గొన్నారు.

# భూకబ్జాలపై ఉన్న శ్రద్ధ పులిని పట్టుకోవడంపై లేదు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** బెంగాల్ టైగర్ తూర్పుగోదావరి జిల్లా నుండి పాదయాత్ర మొదలుపెట్టి ఉత్తరాంధ్రలో ప్రవేశించి ఆవులు దూడలు గొర్రెలు మేకలు చంపుకు తింటున్న జిల్లా మంత్రులకు చలనం లేదని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బుద్ధ నాగ జగదీశ్వరరావు విమర్శించారు. రైతులు పొలాల్లోకి వెళ్లడానికి భయభ్రాంతులు చెందుతున్న మంత్రులు గుడివాడ అమర్నాథ్ కు బూడి ముత్యాల నాయుడు కు బొత్స సత్యనారాయణ అధికారులకు ఆదేశాలు ఇవ్వడంలో పూర్తిగా నిర్లక్ష్య వైఖరితో ఉన్నారని నాగ జగదీష్ విమర్శించారు. గత మూడు నెలలుగా పులి సంచిరిస్తున్నట్లుగా రైతులు గ్రామ ప్రజలు తమ పశు సంపదను కోల్పోతూ గగ్గోలు పెడుతున్న అటవీశాఖ అధికారులు పులి సంచరించినట్లుగా నిర్ధారణ చేయడానికి తప్ప పులిని పట్టుకోవడానికి ప్రత్యేకమైన శిక్షకులను రప్పించడంలో మంత్రులు అధికారులు వైఫల్యం చెందారని నాగ జగదీష్ మండిపడ్డారు. 34 వేల ఎకరాలు ప్రభుత్వానికి ఒక్క రూపాయి తీసుకోకుండా భూములు ఇచ్చిన అమరావతి రైతుల పాదయాత్రను విచ్ఛిన్నం చేయడంలో ఉన్న శ్రద్ధ మంత్రులకు పులిని పట్టుకోవడానికి జిల్లా మంత్రులుగా ఒక్క నిమిషం కూడా సమీక్ష చేయడం లేదని జిల్లాలో భూములు, చెరువులు, కొండలు, వాగులు, ఇసుక,గ్రావల్, దోచుకోవడంలో ఉన్న శ్రద్ధ పులిని పట్టుకోవడంలో చూపిస్తే రైతులకు నష్టం కలిగేది కాదని అటవీ శాఖ అధికారులు రైతులకు నష్టపరిహారం చెల్లించి చేతులు దులుపుకుంటున్నారని పులి ప్రజలను చంపే వరకు ప్రభుత్వంలో చలనం రాదా అని నాగ జగదీష్ ఆవేదన వ్యక్తపరిచారు. ఇకనైనా మంత్రులు బాధ్యత వహించి పులులను పట్టుకోవడంలో నైపుణ్యం ఉన్న వ్యక్తులను రప్పించే ప్రయత్నం చేయాలనినాగ జగదీష్ డిమాండ్ చేశారు.

# మాడగడ కొండ మంచును తిలకిస్తూ మంత్ర ముగ్ధులవుతున్న పర్యటకులు



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** వివరాలకు వెళ్తే అరకు అంటే రెండవ కాశ్మీర్ గా పేరుపొందిన అరుకు అని రాష్ట్రాలు దేశాలు మరియు విదేశాల నుండి వేల మంది పర్యాటకులు అరకు అందాలు చూడటానికి కార్తీక మాసం వచ్చిందంటే కుటుంబ సమేతంగా నవజంటలు కాలేజీ విద్యార్థులు యువత తండోపతండాలుగా తరలి వస్తూ ఉంటారు అరకు లోయలో చాలా కాలం నుండి సుమారుగా 8 కిలోమీటర్ల దూరం ఉన్న మాడగాడ గ్రామానికి కొండపైన ఉన్న మంచు కొండను అందాలు బయట ప్రపంచానికి తెలియలేదు ఈమధ్య కాలంలో అరకు హోటల్ ఓనర్స్ అసోసియేషన్ ద్వారా రెండువారల క్రితం నుంచి బయట ప్రపంచానికి వివిధ ఫేస్బుక్ వాట్సాప్ లో మీడియా రూపంలో బయట ప్రపంచం వెలుగులోకి వచ్చింది ఉదయం ఆరు గంటల నుంచి మాడగడ కొండ మంచును తిలకిస్తూ తండోపతండలుగా పర్యాటకులు ఆనంద ఉత్సవాలు జరుపుకుంటున్నారు పర్యటకులు వారి యొక్క మిత్రులకు కుటుంబ సభ్యులు లకు రండి రండి ఈ ఆనందాన్ని తిలకించండి అని ఫోను ద్వారా సందేహాలను పంపుతున్నారు లంబసింగి మంచు కంటే మాడగడ పకృతి అందాలు సోయగలమంచుకొండ చాలా సుందరంగా ఆనందంగా విలాసవంతంగా పర్యాటకులకు ఆకట్టుకుంటుందని పర్యాటకులు అంటున్నారు.

# పార్వతీపురం పురపాలక సమావేశం



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా 14 సచివాలయంల పరిధిలో 2.80కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుంది. ఎమ్మెల్యే అలజంగి జోగారావు పార్వతీపురం అర్బన్: పురపాలక సంఘం చైర్పర్సన్ బోను గౌరీశ్వరి అధ్యక్షతన నేడు కౌన్సిల్ సమావేశ మందిరంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో అధ్యక్షులుగా స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు పాల్గొనగా కౌన్సిల్ సభ్యులు, కొప్షన్ సభ్యులు, అధికారుల సమక్షంలో జరిగిన సమావేశంలో పురపాలక సంఘం అభివృద్ధిపై సమగ్రంగా చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో ముందుగా పలు వార్డులలో చేపట్టబోతున్న వివిధ అభివృద్ధి పనులు అంశాలతో కూడిన తీర్మానాన్ని సభలో చదివి వినిపించడం జరిగింది. అనంతరం ఇంకా ఎవరి వార్డులలో ఏమైనా సమస్యలు ఉంటే సభ దృష్టికి తీసుకు రావాలని ఎమ్మెల్యే గారు సూచించగా పలు వార్డుల కౌన్సిలర్ సభ్యులు వార్డుల పరిధిలో గల చిన్న చిన్న సమస్యలు సభ దృష్టికి తీసుకు రాగా వాటన్నిటిని పరిష్కరించే దిశగా కృషి చేయడం జరుగుతుందని చైర్ పర్సన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పురపాలక సంఘం సమగ్ర అభివృద్ధి కొరకు పూర్తి స్థాయిలో కృషి చేయడం జరుగుతుందని అందుకు పార్టీలకు, ప్రాంతాలకు అతీతంగా అన్ని వార్డులను పూర్తి స్థాయి అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది ఇందులో ఏ ఒక్క కౌన్సిలర్ తమ వార్డులో అభివృద్ధి పనులు చేయించేందుకు సిద్ధంగా ఉన్నట్లు అయితే వారు ముందుకు వచ్చి పనులు చేయొచ్చు అని వారికి నేరుగా పనులు ఇవ్వడం జరుగుతుంది అని ఇక్కడ ఎవరం చేసినా పురపాలక సంఘం అభివృద్ధే తమ లక్ష్యం అని ఎమ్మెల్యే సభ్యులకు తెలిపారు. అలానే వచ్చే ఏడాది మార్చి ఆఖరుకు టైట్కో గృహాల నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుంది అని ఎమ్మెల్యే సభలో అడిగిన ప్రశ్నకు సమాధానంగా బదులిచ్చారు. సభలో జరుగుతున్న చర్చ అర్థవంతంగా జరగాలి అని అప్పుడే ప్రజలకు సభపై గౌరవం పెరుగుతుంది అని సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఐ గున్నేశ్వరరావు, ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, వార్డు కౌన్సిలర్ సభ్యులు, కోప్షన్సభ్యులు, కమిషనర్ రామప్పలనాయుడు, ఏఈ ఆనంద్, అధికారులు పాల్గొన్నారు.

SITUATION VACANT
Medical representative for 41 yrs old reputed organizagtion at Vizianagaram. Call :8685663763

DRY FRUITS
Sri Lalithambika "Nutri Home DRY FRUITS. Badam Rs.680/- Cashew Rs. 680/- Call :7680039666

REQUIRED
COOK (Male / Female) for hostel at Vizianagaram. Call :9177734568

FOR SALE (HOUSE)
145Sqrd Individual house available at Babametta, Vizianagaram. Call :8500528021

FOR SALE (SITE)
150Sqft 24x60 North facing site at Padmavathi nagar, near Sachivalayam, Vizianagaram Call :8500528021

FOR SALE (HOUSE)
22x48 North facing Individual house available at Babametta, Vizianagaram. Call :8500528021

Flat For sale:
BS Layout, Seethammadhara, Near Port stadium East gate."Only 3 floors. Each floor 2 flats only. Over twenty years old. UDS.50.37 sq yds."Lift facility with two scooters parking. Rs. 55 lakhs contact: Sastry 9848197197

Flat For sale
Babametta 2000 sft south faceing 1 fllor trible bed room aviable if u want pls call me my contact no 8500528021

Flat For sale
VUDA PLOT SALE AT PM PALEM VIZAG""Location : Siddartha Nagar layout"Pm palem to Baba college Road."Pm.palem Last Busstand near."North Facing"160 Sqyds "Sqyd @50000/ slite rate Negotiable.."Ready for construction " Contact"MN Real Estate"9441114657

Flat For sale
1360 sq feet . Sai ratana highest.3bhk celling.. cobordes.. 1st floor.101.. Beside MH school.vizianagram.

Flat For sale
85 cents"Per cent 3 lakhs"East facing "Sangivalasa,tagarapuvallasa" Contact No: 8500528021

Flat For sale
Site for sale at roluguntla 30 acres with cachew trees (7 lakhs income this year) and coconut trees with farm house "Rs.35lakhs per acre

Flat For sale
Babametta individual house 130 sqrd west faceing if u want pls call me my contact no 8500528021

Flat For sale
Padmavathi nagar 200 sqrd east faceing if u want pls call me my contact no 8500528021

Flat For sale
Prakruti Realesate YSR nagar.vuda bit South facing 36×45-180sqd just 9500

Flat For sale
Phool bag area 40×60. 267 sqd West facing .only 16500 any interest **call me now 8500528021**

# బిచ్చమెత్తుకుంటూనే చదివాడు.. కేంబ్రిడ్జ్ యూనివర్శిటీలో సీటు సంపాదించాడు....!

జయవేల్. చెన్నయ్ లో ఈ పేరొక ప్రభంజనం. వాడవాడలా ఈ యువ కెరటానికి జన నీరాజనం. అంత ఆషామాషీ విజయం కాదది. అతని గురించి చెప్తుంటే వినేవారికే గుండె గర్వంతో ఉప్పొంగిపోతుంది. ఇంతకూ ఎవరా జయవేల్..? ఏం సాధించాడు?

బిచ్చమెత్తుకుంటేగానీ పూటగడవదు. రోడ్ల మీద అయ్యా అని అడుక్కుంటే తప్ప నాలుగు మెతుకులు నోట్లోకి పోవు. అలాంటి పరిస్థితుల్లో చదువుకోవడం అంటే అయ్యే పనికాదు. ఒకవేళ కష్టపడి స్కూలుకి వెళ్లినా ప్రాథమిక విద్యతోనే సరిపెట్టుకోవాలి. ఇంతటి దయనీయ స్థితిలో ఉన్న ఓ యాచకురాలి కొడుకు అడ్వాన్సుడ్ మొబైల్ ఇంజినీరింగ్ లో సీటు సాధించడం అంటే మాటలు కాదు. అది కూడా ప్రఖ్యాత లండన్ కేంబ్రిడ్జి యూనివర్శిటీలో అంటే.. కనీసం ఆ సీన్ ఊహకు కూడా అందదు.

దయనీయ స్థితిలో ఉన్న కుటుంబంలోని ఓ 23 ఏళ్ల కుర్రాడు అంతటి ఘనవిజయాన్ని ఎలా సొంతం చేసుకున్నాడు? ఇది తెలియాలంటే ఒక 26 సంవత్సరాలు వెనక్కి వెళ్లాలి.

అది 1980. వేసిన పంట చేతికి రాలేదు. వేరే గత్యంతరం లేదు. జయవేల్ కుటుంబం పొట్ట చేతపట్టుకుని నెల్లూరు నంచి చెన్నయ్ కి వచ్చింది. రానైతే వచ్చారు. కానీ చేసేందుకు ఏ పనీ దొరకలేదు. ఆకలి ఎంత పనైనా చేయిస్తుంది. అలా ఆత్మాభిమానం చంపుకుని బిచ్చమెత్తడానికి సిద్ధమయ్యారు. ఆకలికి తాళలేక అయ్యా ధర్మం అని ఓ రైతు చేయి చాచాడూ అంటే.. మనతల్లి అన్నపూర్ణ అని చెప్పుకునే ఈ దేశ దౌర్భాగ్యం కాక మరేంటి?

సొంత ఊరు కాదు. సొంత ఇల్లు లేదు. అయినవాళ్లు లేరు. విధి వక్రిస్తే వచ్చి వీధిన పడ్డారు. ఫుట్ పాతే ఇల్లూ వాకిలీ. రోడ్డువారనే జీవితాలు. రాత్రిళ్లు మూసి వున్న షాపుల ముందు కాళ్లు డొక్కలో ముడుచుకుని పడుకునేవాళ్లు. ప్రతీసారీ పోలీసులు వచ్చి తరిమేవాళ్లు.

ఒక్కోసారి విధి మనిషిని ఎంత చిత్రవధ చేస్తుందో జయవేల్ కుటుంబమే ఉదాహరణ. పంచభూతాలనే ఒంటిమీద కప్పుకుని తిరిగిన జయవేల్ తండ్రి గుండె భారంతో కన్నుమూశాడు. అమ్మ జబ్బు ముదిరి పూర్తిగా నేలవాలి పోయింది. ఏం చేయాలో తెలియని అయోమయం. అప్పుడు జయవేల్ కు ఆరేళ్ల వయసు.. ఫుట్ పాత్ మీద అచేతనంగా పడిపోయిన అమ్మ పక్కన గుక్క పట్టి ఏడుస్తున్నాడు.

ఈ దృశ్యం ఉమా మధురమన్ అనే దంపతుల కంట పడింది. కుర్రాడి దీనావస్థ ఆ భార్యాభర్తలను కలచివేసింది. ఎలాగైనా సాయం చేయాలని నిర్ణయించుకున్నారు. కానీ ఎలా? ఇవాళరేపు సమాజం ఎలా వుందంటే.. అయ్యా ఇదీ సంగతి అని మాటలతో చెప్తే ఎవరూ స్పందించరు. ఒకవేళ ముందుకొచ్చినా అంతగా లాభం వుండదు. అందుకే మాట కంటే దృశ్యం శక్తివంతమైందని భావించారు. అంతలో ఒక మెరుపులాంటి ఆలోచన. కుర్రాడి దైన్యంపై ఒక వీడియో స్టోరీ తీశారు. దానికి పేవ్ మెంట్ ఫ్లవర్ అని పేరుపెట్టారు. చూసిన ప్రతీ ఒక్కరి హృదయం ద్రవించిపోయింది.

ఇంకా కలిసొచ్చిన అంశం ఏంటంటే ఉమా మధురమన్ సూయం అనే ఎన్జీవో నడుపుతున్నారు. ఆ ట్రస్ట్ సాయంతో జయవేల్ బడిబాట పట్టాడు. అమ్మకోసం పగలంతా భిక్షాటన. రాత్రంతా చదువు. ఒకవైపు అమ్మ ఆలనా పాలనా. మరోవైపు పరీక్షలకు ప్రిపేరేషన్. ఆకలి, కసి, ఆరాటం, తపన, మొక్కవోని దీక్ష.. రోజులు దొర్లాయి. ఇంటర్మీడియెట్ దాకా వచ్చాడు. ఇక ప్రయాణం ఆపొద్దని నిర్ణయించుకున్నాడు. విజయమో వీరస్వర్గమో తేలిపోవాలనుకున్నాడు. ఆకలిని అణచిపట్టి పుస్తకాలను ఒకపట్టు పట్టాడు. లక్ష్మీ కటాక్షం లేకుంటేనేం.. సరస్వతి అతడిని ఒడిలోకి తీసుకునింది. ప్లస్ టూలో టాప్ ర్యాంకర్ గా నిలిచాడు. విషయం తెలుసుకున్న కొందరు మనసున్న మరాజులు సాయం చేశారు. వాళ్ల చల్లని దీవెనలతో కేంబ్రిడ్జి యూనివర్శిటీ ఎంట్రన్స్ ఎగ్జామ్ క్లియర్ చేశాడు. వెంటనే వేల్స్ లోని గ్లెండ్వ్యార్ యూనివర్శిటీ ఆటోమోటివ్ ఇంజనీరింగ్ లో సీట్ ఆఫర్ చేసింది.

చెత్తకుండీ పక్కన పడివున్న అమ్మకు సీటు గురించీ ర్యాంకు గురించీ చెప్పాడు. కానీ ఆ పిచ్చితల్లికి అర్థం కాలేదు. కానీ ఆమె గుండెతడి కన్నీళ్ల రూపంలో వచ్చి ఆశీర్వదించింది.

ప్రస్తుతం జయవేల్ ముందు చాలా లక్ష్యాలున్నాయి. చదువు కంప్లీట్ చేయాలి. ఆ తర్వాత ఒక ఎన్జీవో రన్ చేయాలి. తనలాంటి అభాగ్యులను, అనాథలను అక్కున చేర్చుకుని, వారికి చదువు చెప్పించాలి. వీధిబాలల జీవితాల్లో మార్పులు తేవాలి. తన జన్మ సార్థకం చేసుకోవాలి.!

# మోగాలి కళ్యాణ వీణ

రచన..చివుకుల లక్ష్మి

"కిషోర్! ఇదే నీకు ఆఖరి సారిగా చెప్పడం. మళ్ళీ మళ్ళీ చెప్పి నిన్ను విసిగించడం, నువ్వు వప్పుకోక పోవడం.... నేను కన్నీళ్ళు పెట్టుకోవడం.... నువ్వు నన్ను ఓదార్చడం..... ఎన్నాళ్ళిలా?? నాకూ ఓపిక నశించి పోతోంది... వయసు పెరుగుతుండడంతో ఓపిక కూడా తగ్గిపోతోంది.

ఇకనైనా నీకు పెళ్లి సంబంధాలు చూడడం మొదలు పెడతానురా. ఇదివరకు అడిగితే ఇప్పుడే కదా ఉద్యోగం వచ్చింది రెండు సంవత్సరాలు ఎంజాయ్ చేయనీ అన్నావు.

అలా అంటూనే నాలుగు సంవత్సరాలు గడిపేసావు... ఇప్పుడైనా ఇంక నాకు అడ్డు చెప్పకు" ఆరోజు పొద్దున్నే కిషోర్ తో వాదనకి దిగాను నేను.

"సరే అమ్మా! నీ ఇష్టం.... నీ మాట ఎందుకు కాదనాలి, అలాగే కానీ.... అయితే నాదో కండీషన్ , నా డిమాండ్లు నాకూ ఉంటాయి మరి...

నాకు మాత్రం అమ్మాయి కుందనపు బొమ్మలా, బాపూ గీసిన చిత్రంలా... అందంగా వుండాలి...

అలాగే తప్పనిసరిగా ఉద్యోగం చేస్తుండాలి. ఈ రెండు క్వాలిటీస్ వుండేలా మాత్రం చూడమ్మా." అన్నాడు కిషోర్ .

"నీకేంటిరా! మగ మహారాజువి, అందగాడివి, ఇంచుమించుగా కొంచెం తక్కువగా ఆరడుగులు వుంటావు.

అదీగాక నెలకి లక్ష దాటి జీతం వచ్చే సాఫ్ట్వేర్ ఉద్యోగం వుంది. అన్ని సౌలభ్యాల తోటీ కట్టించుకున్న సొంత ఇల్లు, కారూ ఉన్నాయి.

నిన్ను చూసి ఏ ఆడపిల్ల అయినా ఎగిరి గంతేసి మరీ ఒప్పుకుంటుంది." కిషోర్ కేసి గర్వంగా చూస్తూ అన్నాను.

మగపిల్లాడి తల్లినని అప్పుడే కొద్దిగా గర్వం కూడా వచ్చింది నాకు.

మా కాలంలో పెళ్ళి జరిగే రోజుల్లో గానీ, ఈ మధ్య కాలంలో మా కుటుంబాలలో ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేసి నప్పుడు గానీ,

పెళ్లిలో ఆడపెళ్ళివారు మగపెళ్లి వారికి అణుకువగా వుండి, వారు కోరిన కోరికలు క్షణాల మీద తీర్చి, మగ పెళ్లి వారికి వారి బంధువులకూ, పెళ్ళికూతురి తండ్రో లేక అన్నగారో దగ్గరుండి మరీ అరిటాకులు వేసి...

అణగి మణిగి ఉంటూ శ్రద్ధగా కొసరి కొసరి మరీ వడ్డించి, చాలా జాగ్రత్తగా, వాళ్లకి కోపం రాకుండా చూసుకునే వాళ్ళు. మగపెళ్లి వారి భోజనాలు పూర్తి అయ్యేకే ఆడపెళ్లి వారు భోజనాలు చేయడం మొదలు పెట్టేవారు.

మా అమ్మగారి పెళ్లిలో అయితే మగపెళ్లి వారు బూరెలు లడ్డూలు కావాలని పందిరి మీదకి విసిరేసి, అయిపోయాయి మళ్లీ తీసుకు రమ్మని చెప్పేవారని మా అమ్మ వైపు వాళ్లని చాలా ఇబ్బందులు పెట్టేరనీ ఇప్పటికీ మా అమ్మ బాధ పడుతూ అందరికీ చెప్పుకుంటూ ఉంటుంది.

మా తాతగారూ, వాళ్ళ బంధువులూ గడగడా వణుకుతూ నాన్నగారి వైపు బంధువులకు మర్యాదలు చేసేవారుట.

మరీ అంత చేయక పోయినా కొంచెం అయినా మగ పెళ్లి వారి దర్పం చూపించాలి కదా. ఇప్పుడు నాకు కూడా ఆ అవకాశం వచ్చిందని తెగ మురిసి పోతున్నాను.

పెళ్లి కొడుకు తల్లిని కదా! నా పెత్తనం నా గొప్పతనం చూపించాలి. ఆడ పెళ్లి వారిని హడలెత్తించి పరుగులు పెట్టించాలి. మనసులోనే ఏమేం చేయాలో ప్రణాళికలు వేసేసుకుంటున్నాను.

ఇంతలో మా మావగారు వచ్చి...."మీరు ఎన్ని అయినా చెప్పండి. అమ్మాయి మాత్రం బ్రాహ్మణులలో మన శాఖ వారే అయి వుండాలి" అని గట్టిగా అల్టిమేటం ఇచ్చి వెళ్ళారు.

మా అత్తగారు వచ్చి "అమ్మాయ్ ! నా మనవడికి భార్య కాబోయే అమ్మాయికి దైవభక్తి తప్పని సరిగా వుండాలి. పూజలు వ్రతాలు నోములు లాంటివి ఏవీ వదలకుండా చేయాలి... అలాంటి అమ్మాయిని చూడవే!!" అని సలహా ఇచ్చారు.

మా ఆయన వచ్చి "వంట వచ్చిన అమ్మాయిని చూద్దాం ఇంత కాలం ఇక్ష్వాకుల కాలం నాటి రెసిపీలతో నీ చేతి వంటలు తిన్నాం, ఇప్పుడు ఇంక కొత్త వంటలు లేటెస్ట్ వంటలు రుచి చూడాలని వుంది." అంటూ ఒక కండిషన్ చేరుస్తుంటే ఆయన వైపు కొరకొరా చూసాను. అయినా వంటొచ్చిన అమ్మాయైతే నాకు వంటచేసే శ్రమ తప్పుతుందని మౌనంగా అంగీకరించేసాను.

మా ఆడపడుచు "ఆ వచ్చిన అమ్మాయికి అన్నదమ్ములు వుండేలా చూడవే. బావమరిది బ్రతుకు కోరతాడు అంటారు" అని సలహా ఇచ్చింది.

ఈ కండిషన్ లన్నీ మళ్ళీ ఎక్కడ మరిచి పోతానో అని, గుర్తుగా ఒక పేపర్ పెన్ తీసుకుని రాయడం మొదలు పెట్టాను.

అది ఎలా ఉందంటే కిరాణా షాపు సరుకుల లిస్టులా తయారయ్యింది...

'నాకు ఎలాంటి కోడలు కావాలంటే ?'

1. అమ్మాయిది మా కులం మా శాఖ మాత్రమే అయి వుండాలి.
2. అబ్బాయికి అమ్మాయికి జాతకాలు బాగా కుదరాలి.
3. అమ్మాయి అందంగా సన్నగా నాజూగ్గా వుండాలి.
4. అమ్మాయి ఇంజనీరింగ్ చదివి సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తూ వుండాలి.
5. అమ్మాయికి పనిపాటలు అన్ని రకాల వంటలు చేయడం వచ్చి వుండాలి.
6. అమ్మాయికి అన్నదమ్ములు తప్పని సరిగా వుండాలి (అక్కచెల్లెళ్ళు లేకుండా ఒక్కత్తే కూతురైతే మరీ శ్రేష్ఠం) .
7. అమ్మాయి తల్లిదండ్రులు పెద్ద పొజిషన్ లో వుండాలి.
8. పెళ్లి గ్రాండ్ గా సెంట్రలైజ్డ్ ఎ.సి. ఫంక్షన్ హాల్ లో చేయాలి.
9. లాంఛనాలు పెట్టుపోతలు చీరలు సారెలు ఘనంగా పెట్టాలి.
10. కోడలిగా మా ఇంటికి వచ్చాక అణుకువగా వుండి ఎదురు సమాధానం చెప్పక అందరితో కలిసి మెలిసి వుండాలి.
11. పూజలు వ్రతాలు నోములు చేయాలి.
12. బంధువులను ఆదరించాలి. సాంప్రదాయ బద్ధంగా వుండాలి.

ఇలా ఒక లిస్టు తయారుచేసుకుని సంబంధాలు చూడడం మొదలు పెట్టాను.

మొదటి సారి వచ్చిన ఆరు సంబంధాలు మా కంటికి అస్సలు ఆనలేదు.

మేము మగ పెళ్లి వారం అనే అహంకారంతో ఆ సంబంధాలను ఏదో కారణం చెప్పి వెనక్కి పంపించి వేసాము.

మాకేంటి ఇంకా మంచి సంబంధం వస్తుంది. అసలు దేనికీ కాంప్రమైజ్ కాకూడదు అని బిగదీసుకు కూర్చున్నాము.

మొదట్లో వానాకాలం వర్షాల్లా సంబంధాలు బాగానే వచ్చినా ఆ తరువాత ఎండా కాలం జల్లుల్లా వాటి ఉధృతి తగ్గిపోయింది.

సరిగా అలాంటప్పుడే ఒక మంచి సంబంధం వచ్చింది. అన్ని విధాలా మాకందరికీ చాలా బాగా నచ్చింది.

వెంటనే ఓకే చెప్పేసాము అయితే కథ అడ్డం తిరిగి ఆ అమ్మాయి వాళ్లు సంబంధాన్ని రిజక్ట్ చేసారు.

కారణం ఏమిటంటే అబ్బాయి కంటే అమ్మాయి కి జీతం ఎక్కువట అందుకని సంబంధం రిజక్ట్.

మరో సంబంధం అబ్బాయి కంటే అమ్మాయికి బి.టెక్ లో మార్కులు... ఎక్కువ వచ్చాయిట అందుకని సంబంధం రిజక్ట్.

ఇంకో సంబంధం అబ్బాయి బి.టెక్ మంచి కాలేజ్ లో చదవలేదుట. అమ్మాయి పెద్ద... పేరున్న కాలేజ్ లో చదివిందిట సంబంధం రిజక్ట్.

మరో సంబంధం ఉమ్మడి కుటుంబం వద్దు అని అమ్మాయి వాళ్ళు సంబంధం రిజక్ట్ చేసారు.

ఇంకో సంబంధం అబ్బాయి ఆరడుగుల పొడవైన వాడు వుండాలని అమ్మాయి కోరికట. కానీ ఆరు అంగుళాలు... తక్కువగా వున్నాడని సంబంధం రిజక్ట్.

పెళ్లి చూపులు చూడడానికి అమ్మాయి వాళ్ల ఇంటికి వెళ్లి నప్పుడు (కారు సర్వీసింగ్ కు ఇచ్చిన కారణంగా) ఆటోలో వచ్చారని, మరీ చీప్ గా ఆటోలో రావడమేమిటి? అని అమ్మాయి వాళ్లు సంబంధం రిజక్ట్ చేసారు.

ఒక సంబంధం వాళ్లు అబ్బాయి తల్లి అంటే నేను స్టైలిష్గా లేనని, లిప్ స్టిక్ గట్రా వేసుకోలేదని మోడ్రన్ గా లేననీ పాతకాలపు అత్తగారిలా వున్నాననీ సంబంధం రిజక్ట్ చేసారు.

అలాగే చాలా సంబంధాలు జాతకాలు దగ్గర వెనక్కి వెళ్ళి పోయాయి. మా పండితులు ఇద్దరికీ జాతకాలు కలిసాయి, పెళ్లి చేసుకోవచ్చు అని చెపితే....

అమ్మాయి వైపు వాళ్లు "మా పండితులు జాతకం కుదరలేదు అని చెప్పారు అండీ. మాకు ఆయన చెప్పిందే వేదం మేము ఇంక ఎవరు చెప్పినా వినం." అని భీష్మించుకుని కూర్చుని సంబంధం రిజక్ట్ చేసేవారు.

అలా చాలా సంబంధాలు జాతకాలు దగ్గర పోయాయి.

ఒక సంబంధం అయితే "ఏమోనండీ మా అమ్మాయికి, మీ అబ్బాయితో మాట్లాడాక 'అబ్బ!!! ఈ అబ్బాయి నా కోసమే పుట్టాడు'!! అనే ఫీలింగ్ రాలేదంటండీ.

ఏమనుకోకండి మంచి సంబంధమే వస్తుంది మీకు" అంటూ పుండుమీద కారం చల్లి నట్లు సానుభూతి వాక్యాలొకటీ!! (అంటే వాళ్లది మంచి సంబంధం కానట్టు)

మేము ఎక్కడో మేఘాల్లో విహరిస్తూ వున్న వాళ్లం కాస్తా అమాంతం అప్పటికప్పుడు పైనుంచి గబగబా లిఫ్ట్ లో కిందకు దిగిపోయాము. ఇప్పుడు మా కాళ్లు నేలమీదే వున్నాయి.నేను ముచ్చటపడి, కష్టపడి రాసుకున్న లిస్టు ఎప్పుడో చింపేసాను.

ఫలానా 'గుడిలో దేవుడి కళ్యాణం చేయించండి. వెంటనే మీ అబ్బాయి పెళ్లి అయిపోతుంది' అని ఒకరు.

'ఒకసారి కాళహస్తి తీసుకు వెళ్లి రాహు కేతు పూజ' చేయించమని ఒకరు.

'ఫలానా గుడిలో మీ అబ్బాయిని నిద్ర చేయమని చెప్పండి' అని ఒకరు.

'ఫలానా చెట్టు కింద మీ అబ్బాయిని నలభై రోజులు దీపం పెట్టమనండి' అని ఒకరు.

'మీ అబ్బాయిని ఫలానా మంత్రం జపం చేయ మనండి' అని ఒకరు సలహాలు ఇవ్వడం మొదలు పెట్టారు.

ఇదంతా చూసి చూసి విసిగి పోయిన కిషోర్

"అమ్మా! నేను డైవోర్స్ తీసుకున్న అమ్మాయిని కానీ, భర్త చని పోయిన అమ్మాయిని కానీ పెళ్ళి చేసేసుకుంటాను, వాళ్లకి ఒక జీవితాన్ని ఇచ్చినట్లు అవుతుంది" అంటూ పెద్ద సంఘ సంస్కర్తలా, వీరేశలింగం పంతులు గారి లెవెల్లో ప్రకటించేసాడు కిషోర్.

"అయ్యో! ఇదేం ఆలోచనరా?!" అంటూ కొడుకు పడుతున్న వేదన చూడలేక అనునయిస్తున్నట్లుగా ఇంకా ఎక్కడో చిరు దీపంలా ఆశ రెపరెప లాడుతుంటే......

"అంత ఖర్మ ఏమీ పట్టలేదురా నీకు. ఏది జరిగినా అంతా మన మంచికే అనుకోవాలి.

ఆ అమ్మాయిలు మాత్రం అంత ఈజీగా ఒప్పేసుకుంటారా! ఏమిటి! ఒకసారి జీవితంలో దెబ్బతిన్నారు కాబట్టి ఇంకా జాగ్రత్తగా ఆచి తూచి మరీ అడుగులు వేస్తారు. వాళ్లు ఇంకా సవాలక్ష ప్రశ్నలు వేస్తారు." అంటూ ఓదార్పుగా కిషోర్ భుజం మీద చెయ్యి వేసాను.

మంచి మార్కులతో చదువు పూర్తి అవ్వగానే కిషోర్ కు కాలేజ్ క్యాంపస్ ఇంటర్వ్యూ లో జాబ్ వచ్చింది.

కాలేజీ గేట్ నుంచి కార్పొరేట్ ఆఫీసు వరకూ ఏ ఆటంకాలు లేకుండా వెళ్లాడు కానీ కార్పొరేట్ ఆఫీసు నుంచి కళ్యాణ మండపం దాకా వెళ్ల లేక పోతున్నాడు.

దీనికి కూడా ఇంటర్వ్యూ లాంటివి, కోచింగ్ సెంటర్ లాంటివి వుండే బావుండును.

"అమ్మా! పోనీ నేను అమ్మాయికి ఎదురు కట్నం ఇచ్చి పెళ్లి చేసుకుంటే? పూర్వం రోజులలో అలాగే చేసుకునే వారుట కదా." అయోమయంగా చూస్తూ అన్నాడు కిషోర్.

నాకు వాడిని చూస్తే భయంగా వుంది. ఇప్పుడు ఈ పెళ్లి కూతుర్లు పెడుతున్న వంకలకీ కండీషన్లకీ నా కొడుకుకు ఒకవేళ పిచ్చి గానీ ఎక్కుతుందేమో అని భయం మొదలైంది నాలో.

ఇప్పటికే బుర్ర హీటెక్కి పోయి వాడి జుట్టు కూడా ఊడి బట్టతల అయి పోతోంది. ఇప్పుడు అదో వంక దొరుకుతుందేమో.... అమ్మాయిలకు... బట్టతల వాడు మాకొద్దు అని రిజక్ట్ చేస్తారేమో.

"అలా ఆలోచించకురా కిషోర్. అప్పుడు అమ్మాయి వాళ్లకి వీడిలో ఏదో లోపం వుంది అందుకే ఎదురు కట్నం ఇస్తానంటున్నారు. అని తప్పుగా ఆలోచిస్తారు అవన్నీ ఏం వద్దు. 'కళ్యాణం వచ్చినా కక్కు వచ్చినా ఆగదంటారు' నీకు కళ్యాణ ఘడియలు తోసుకు వస్తే తప్పకుండా అవుతుంది. ఇంకా ఆ టైమ్ రాలేదనుకుంటాను." వాడిని ఓదారుస్తూ అన్నాను.

ఇప్పుడు నేను గానీ మా ఇంట్లో వాళ్లు గానీ పెళ్లిళ్లకి ఫంక్షన్స్ కి వెళ్లడం మానేసాము. తప్పు చేసిన వాళ్లలాగా తప్పుకు తప్పుకు తిరుగుతున్నాము.

"మీ అబ్బాయికి పెళ్లి ఎప్పుడు చేస్తారూ ? మాకు పప్పు అన్నం ఎప్పుడు పెడతారూ "? అని అందరూ వ్యంగ్యంగా అడుగుతూ వుంటే ఏం చెప్పాలో తెలియడంలేదు.

అమ్మాయిలకి పెళ్లి తొందరగా అవ్వాలంటే రుక్మిణి కళ్యాణం పుస్తకం చదవమని చెపుతారు.

"మరి అబ్బాయిలకు పెళ్లి తొందరగా అవ్వాలంటే ఏమి చదవమని... మా అబ్బాయికి చెప్పనూ? మా అబ్బాయి చేత ఏమి వ్రతం... చేయించనూ? కాస్త మీరైనా చెప్పి పుణ్యం కట్టుకోండి".

అప్పటికీ తిరుపతిలో కళ్యాణం చేయించాను. ఎన్నో మొక్కుబడులు మొక్కుకున్నాను.

ఇప్పుడు నేను లిస్టు మళ్లీ తిరగ రాసుకున్నాను.

'నాకు ఎలాంటి కోడలు కావాలంటే'?

ఎలాంటి కోడలు అయినా పరవాలేదు.

1. అమ్మాయి మా కులం మా శాఖ కాక పోయినా,
2. జాతకాలు కుదరక పోయినా,
3. పూజలు వ్రతాలు నోములు చేయకపోయినా,
4. అమ్మాయి అందంగా, సన్నగా, నాజూగ్గా లేకపోయినా,
5. అమ్మాయి తక్కువ చదువుకున్నా, ఉద్యోగం చేయక పోయినా,
6. అమ్మాయికి పనిపాటలు, వంట రాక పోయినా,
7. అమ్మాయికి అన్నదమ్ములు లేకపోయినా,
8. పెళ్లి ఎంత సింపుల్ గా చేసినా, ఆఖరికి ఏ గుడిలో చేసినా,
9. లాంఛనాలు పెట్టుపోతలు చీరలు సారెలు పెట్టక పోయినా,
10. ఏ భాష ఏ ప్రాంతం ఏ కులం ఏ మతం అయినా,
11. డైవోర్స్ తీసుకున్న అమ్మాయి అయినా,
12. ప్రమాదవశాత్తూ భర్త చనిపోయిన అమ్మాయి అయినా,

ఇలా లిస్ట్ తయారుచేసి ఇంకా సంబంధాలు వెతుకుతూనే వున్నాను.

ఈరోజుల్లో మగపిల్లాడికి పెళ్లి సంబంధాలు చూసి పెళ్లి చేయడం కంటే కొంచెం కష్టపడితే చంద్ర మండలానికి అయినా వెళ్లి రాగలమేమో...

ఇదివరకు ఆడపిల్ల పెళ్లి కాస్త లేట్ అయితే 'గుండెల మీద కుంపటి' అనే సామెత వాడేవారు. ఇప్పుడు మగపిల్లాడి పెళ్లి లేట్ అయితే ఏ సామెత వాడాలి. 'గుండెల మీద ఇండక్షన్ స్టవ్' అనాలా?.

మీరు కూడా మా అబ్బాయికి ఒక సంబంధం చూడరూ!!...

# సంపూర్ణ కార్తీక మహాపురాణం

## (నిత్య పారాయణ గ్రంథము)



(నిన్నటి తరువాయి)

**ధర్మవీరోపాఖ్యానము**

పూర్వము గోదావరీ తీరములో దురాచారవంతుడు, పరమ పిసినిగొట్టు అయిన ఒక వైశ్యుడు వుండేవాడు. ఈ లుబ్ధుడు దానధర్మాలు చేయకపోవడమే కాక, తాను కూడా తినకుండా ధనమును పోగు చేసేవాడు. ధనధాన్యాలనే కాదు. కనీసము ఎవరికీ మాట సాయమైనా చేసే వాడుకాడు. నిత్యమూ పరులను నిందిస్తూ పరద్రవ్యాసక్తుడై మసలే ఈ పిసినిగొట్టు ధనమును వడ్డీలకు తిప్పుతూ అంతకంతకూ ద్రవ్యాన్ని పెంచుకోసాగాడు. ఒకాసారి ఈ లుబ్ధుడొక బ్రాహ్మణునికి ఇచ్చిన అప్పును రాబట్టుకోవడం కోసం అతని గ్రామానికి వెళ్లి - తానిచ్చిన బాకీని వడ్డీతో సహా ఆ క్షణమే చెల్లించవలసిందిగా పట్టుబట్టాడు. అందుకు, బ్రాహ్మణుడు 'ఋణదాతా! నేను నీ బాకీ ఎగవేసేవాడిని కాను ఎందుకంటావేమో---

**శ్లో॥ యో జీవతి ఋణీనిత్యం నియమం కల్పమశ్నుతే ।**

**పశ్చాత్తస్యసుతో భూత్వా తత్సర్వం ప్రతిదాస్యతి ॥**

'ఎవడయితే ఋణం తీర్చకుండానే పోతాడో, వాడు మరునటి జన్మలో ఋణదాతకు సంతురూపముగా జన్మించి ఆ ఋణాన్ని చెల్లుబెట్టుకోవలసి వస్తుంది. అందుచేత ఏదో విధముగా సంపాదించి ఈ మాసాంతానికల్లా నీ ఋణము చెల్లుబెడతాను. అంతవరకూ ఓర్పు వహించి వుండు' అని చెప్పాడు. ఆ బ్రాహ్మణ వచనాలను పరాభవ వాక్కులుగా భావించిన లుబ్ధుడు కనిసి, నీ కబుర్లు నా దగ్గర కాదు. నీ బాకీ వసూలు కోసం నెల్లాళ్లాగే సమయం నాకు లేదు. మర్యాదగా ఇప్పుడే ఇయ్యి లేదా ఈ కత్తితో నిన్ను నరికేస్తాను' అనినాడు. యధార్థంగా ఆ సమయంలో ధనములేదని, అప్పటికప్పుడు తానా అప్పు తీర్చలేననీ చెప్పాడు విప్రుడు. మరింత మండిపడిన ఆ పిసినారి - బ్రాహ్మణుడిని జుట్టుపట్టుకుని లాగి, నేలకు పడదోసి, కాలితో తన్ని, అప్పటికీ కోపం తీరక కత్తితో ఒక వేటు పెట్టాడు. సింహము యొక్క పంజా విసురుకు లేడిపిల్ల చనిపోయినట్లుగా,క్రోధోన్మత్తుడైన ఆ కోమటి కొట్టిన కత్తిదెబ్బకు బ్రాహ్మణుడు ప్రాణాలు కోల్పోయాడు. అంతటితో కోమటి-హత్యానేరానికి గాను రాజు తనను దండిస్తాడనే భయంతో త్వరితముగా ఇంటికి పారిపోయి - గుట్టుగా బ్రతకసాగాడు. బ్రతికినంతకాలం గుట్టుగా ఉండగలమే గాని గుట్టుగా ఉన్నంత మాత్రం చేత ఎల్లకాలం బ్రతకలేం గదా! అదే విధముగా ఆ కోమటి కూడా ఆయువు దీరి మృతి చెందాడు. యమకింకరులు వచ్చి, ఆ జీవుని నరకానికి తీసుకుపోయారు. జనకభూపతీ! 'రురువు' లనే మృగాల చేతా, వాటి శృంగాల చేతా పీడింప చేసే ఒకానొక యాతననే 'రౌరవం' అంటారు. ఈ కోమటిని ఆ రౌరవమనే నరక విభాగములో వేసి శిక్షించవలసిందిగా ఆజ్ఞాపించాడు యమధర్మరాజు. కింకరులు ఆ ఆజ్ఞను అమలు చేయసాగారు.

ఇక ఈ భూలోకములో ఆ లుబ్ధ వైశ్యుని కుమారుడైన 'ధర్మవీరు'డనేవాడు - మహాదాతా, పరోపకారియై - పిత్రార్జితమైన అగణిత ధనరాశులతో ప్రజా శ్రేయస్సుకై చెరువులు, నూతులు త్రవ్వించి తోటలు వేయించి - వంతెనలు కట్టించి - పేదలకు వివాహ ఉపనయనాదులు చేయిస్తూ - యజ్ఞయాగాది క్రతువులను - క్షుత్పీడితులకు తరతమ భేద రహితముగా అన్నదానాలను చేస్తూ । ధర్మాత్ముడుగా పేరు పొందాడు. ఒకానొక నాడీ ధర్మవీరుడు విష్ణుపూజ చేసే సమయానికి త్రిలోక సంచారియైన - నారద మహర్షి యమలోకము నుండి బయలుదేరి హరినామ స్మరణను చేసుకుంటూ ఈ ధర్మవీరుని తావుకు వచ్చాడు. ముంగిలికి వచ్చిన మునిరాజు నారదుని చూచి ధర్మవీరుడు భక్తిప్రపత్తులతో ప్రణమిల్లాడు. అర్ఘ్యపాద్యాది వివిధోపచారాలతోనూ నారదుని పూజించి ' నారదా! దేవర్షులైన మీరిలా మా భూవర్షానికి అందునా నా గృహానికి విచ్చేయడం వలన నా జన్మధన్యమైనది . హే దివ్య ప్రభూ! నేను నీ దాసుడిని. నన్నేమి చేయమంటావో ఆజ్ఞాపించు. నువ్వేమి చెబితే అది చేస్తాను' అని వినయపూర్వకముగా వేడుకున్నాడు. అందుకు సంతసించిన నారదముని చిరునవ్వు ముఖము కలవాడై 'ధర్మవీరా! నా కోసము నువ్వేమీ చేయనక్కరలేదు. నీ శ్రేయస్సుకై చెబుతున్న నా ఈ మాటల్ని శ్రద్ధగా విను. కార్తీక ద్వాదశి శ్రీ మహావిష్ణువునకు అత్యంత ప్రియమైన రోజు. ఆ రోజున చేసిన స్నాదాన జప తప: ప్రభృతి కార్యాలన్నీ కూడా విశేషమైన ఫలాన్నిస్తాయి. ధర్మవీరా! సూర్యుడు తులావాశిలో వుండగా కార్తీక ద్వాదశి ంపాత:స్నాతులై - సాలగ్రామను చేసేవారు - దరిద్రులు గానీ, ధనికులు గానీ, యతులు గానీ, వానప్రస్థులు గానీ, బ్రాహ్మణులు గానీ, క్షత్రియులు గానీ, వైశ్యులుగానీ, శూద్రులు -స్త్రీలేగానీ - వాళ్లెవళ్లయినా సరే జన్మ జన్మాంతర కృత పాపాలను దహింపచేసుకున్న వాళ్లే అవుతారు. మరో ముఖ్య విషయమును చెబుతాను విను. నీ తండ్రి మరణించి, యమలోకములో పడరాని పాట్లు పడుతున్నాడు. అతనికి నరకబాధా విముక్తిని సంకల్పించి - నువ్వు కార్తీక ద్వాదశినాడు సాలగ్రామ దానమును చెయ్యి.

నారదుడు చెప్పినదంతా విని నవ్వేశాడు ధర్మవీరుడు. పైపెచ్చు 'నారద మునీంద్రా! నా తండ్రి పేరున - గో,భూ,తిల, సువర్ణాది దానాలు ఎన్నో చేశాను. వాటివల్ల వెలువరించబడిన నరకయాతన కేవలం సాలగ్రామమనే రాయి ఎందుకు ఉపయోగపడుతుంది? తినడానికా పనికిరాదు, అలంకారానికా నవరత్నాలలోనిది కాదు. ఏరకంగాను ఎవరికీ కూడా పనికిరాని దానిని నేనెందుకు దానము చేయాలి. రాత్రి దాతకు కీర్తి వుండదు. ఆ దానమును పట్టిన వానికి సుఖము వుండదు. కాబట్టి ఆ సాలగ్రామ దానమును నేను చెయ్యనుగాక చెయ్యను.' అన్నాడు.

నారదుడెంత అనునయముగా చెప్పినా కూడా, ధర్మవీరుడు తన మూర్ఖత్వాన్ని వదలనూలేదు. సాలగ్రామ దానానికి అంగీకరించనూలేదు. అంతటితో నారదుడు అంతర్హితుడైపోయాడు. మరికొంత కాలానికి ధర్మవీరుడు మరణించాడు. గౌరవనీయులు, సర్వహితాత్ములు అయినపెద్దల మాటలను పాటించని పాపానికి - సాలగ్రామ దానము చేయకపోవడము వలన నరకగతుడై. అనంతరము మూడు మారులు పులిగాను, మూడుసార్లు కోతిగాను, అయిదుసార్లు ఆబోతుగాను, పది పర్యాయాలు స్త్రీగాను జన్మించి వైధవ్య పీడను పొందడం జరిగింది. పున:పదకొండవ జన్మలో కూడా ఒకానొక యాచకుని పుత్రికగా జన్మించవలసి వచ్చింది. పుర్వ కర్మవలన పెండ్లి కుమారుడు అనతికాలంలోనే మరణించడంతో - ఒక్కగానొక్క కూతురికి కలిగిన వైధవ్యానికి చింతించి ఆ యాచక బ్రాహ్మణుడు జ్ఞాన దృష్టిచేత తన కూతురి పూర్వకర్మను గతపాపఫలాన్ని తెలుసుకున్నవాడై - ఆ విషయాలన్నీ ఆమెకు సవిస్తరంగా చెప్పి - కార్తీకసోమవారం నాడు వేదోక్త విధిగా, జన్మజన్మార్జిత పాపనాశకమైన సాలగ్రామ దానాన్ని చేయించాడు.ఆ పుణ్యఫలావాప్తి వలన - మరణించిన పెండ్లికొడుకు పునర్జీవితుడయ్యాడు. ఆ దంపతులు ఇహ జీవితాన్ని ధర్మకామ సౌఖ్యాలతో గడిపి కాలాంతర స్వర్గమును చేరి, పుణ్యఫలానుభవాప్తులయ్యారు. తదుపరి ధర్మవీరుడు ఇరవై మూడవ జన్మగా ఒక బ్రాహ్మణుని ఇంట శిశువుగా పుట్టి, పూర్వజన్మలో చేసిన మహత్త్వ పూర్వక సాలగ్రామ దాన పుణ్యవిశేషము వలన జ్ఞానియై - ప్రతివర్ష ప్రయుక్త కార్తీక సోమవారము పర్వదినాలలో సాలగ్రామ దానాన్ని ఆచరిస్తూ - ఆ పుణ్యఫలముగా మోక్షప్రాప్తుడయ్యాడు. ఇతగాడి సాలగ్రామ దాన మహాపుణము వలన 'రౌరవ' గతుడైన ఇతని తండ్రి కూడా నరకము నుండి విముక్తుడయ్యాడు. కాబట్టి జనకా మహారాజా! కార్తీక మాసములో సాలగ్రామ దానము చేత విష్ణువు సంప్రీతుడై విశేష పుణ్యాన్ని కల్పిస్తాడని ధ్రువపరుచుకో, ఎంతటి పాపానికైనా సరే కార్తీక మాసంలో సాలగ్రామ దానమును చేయడమే సర్వోత్తమమైన ప్రాయశ్చిత్తము. ఇంతకు మించిన ప్రాయశ్చిత్తము మరొకటి లేదు అనడంలోని ఏ మాత్రమూ అతిశయోక్తి లేదు.

**ఏవం శ్రీ స్కాందపురాణాంతర్గత కార్తీ మహాత్మ్యే ఏకాదశ, ద్వాదశాధ్యాయౌ (పదకొండు-పన్నెండు అధ్యాయములు)**

**ఆరవరోజు పారాయణము సమాప్తము.**

**ఏడవరోజు పారాయణము**

**త్రయోదశాధ్యాయము**

**కన్యాదాన ఫలము**

వశిష్ఠ ఉవాచ: రాజా! ఎంత చెప్పినా తరగని ఈ కార్తీక మహాత్మ్య పురాణములో కార్తీకమాసంలో చేయవలసిన ధర్మాల గురించి చెబుతాను. ఏకాగ్రచిత్తుడవై విను. తప్పనిసరిగా చేయవలసిన వానిని చేయకపోవడం వలన పాపాలను కలిగించేవీ అయిన ఈ కార్తీక ధర్మాలన్నీ కూడా - నా తండ్రియైన బ్రహ్మదేవుని ద్వారా నాకు బోధించబడ్డాయి. నీకిప్పుడు వాటిని వివరిస్తాను. జనక రాజేంద్రా! ఈ కార్తీర మాసంలో కన్యాదాన, ప్రాత:స్నాములు, యోగ్యుడైన బ్రాహ్మణ బాలకునకు ఉపనయనము, చేయించడం, విద్యాదాన, వస్త్రదాన, అన్నదానములు - ఇవి చాలా ప్రధానమైనవి. బ్రాహ్మణ కుమారునికి కార్తీకమాసములో ఒడుగు చేయించి దక్షిణను సమర్పించడం వలన పూర్వజన్మ పాపాలు కూడా తొలగిపోతాయి. ఆ విధముగా తమ ధనముతో ఉపనయనము చేయించబడిన వటువు చేసే గాయత్రీ జపము వల్ల దాత పంచ మహాపాతకాలూ నశించిపోతాయి. వంద రావిచెట్లు నాటించినా, వంద తోటలను వేయించినా, వంద నూతులను - దిగుడు బావులను నిర్మించినా, పదివేల చెరువులను తవ్వించినా వచ్చే పుణ్యమెంతయితే వుంటుందో అది పేద బ్రాహ్మణ బాలునికి ఉపనయనము చేయించడం వలన కలిగే పుణ్యంలో పదహారోవంతుకు కూడా సమానము కాదు. మరో విషయమును గుర్తుంచుకో -

**శ్లో॥ మాఘ్యాం వైమాధవేమాసి చోత్తమం మౌంజి బంధనం।**

**కారయిష్యంతి తే రాజన్ దానం దత్వాతు కార్తీకే ॥**

కార్తీకంలో ఉపనయన దానమును చేసి తదుపరిని వచ్చే మాఘములో గాని, వైశాఖములో గానిఉపనయనము చేయాలి. సాధువులు, శ్రోత్రియులూయైన బ్రాహ్మణ బాలకులకు ఉపనయనమును చేయించబం వలన అనంత పుణ్యము కలుగుతుందని ధర్మవేత్తలైన మునులందరూ కూడా చెప్పియున్నారు. అటువంటి ఉపనయనానికి కార్తీక మాసంలో సంకల్పమును చెప్పుకుని ఫలానా వారికి నేను నా ద్రవ్యముతో ఉపనయనమును చేయిస్తాను - అని వాగ్దానము చేయడం వలన కలిగే సత్ఫలితాన్ని చెప్పడానికి స్వర్గలోక వాసులకుకూడా సాధ్యము కాదని తెలుసుకో.

జనక నరపాలా! ఇతరుల సొమ్ముతో చేసే తీర్థయాత్రలు, దేవ, బ్రాహ్మణ సమారాధనలు వీని వలన కలిగే పుణ్యం ఆ ధనదాతలకే చెందుతుందన్న విషయము జగద్విదితమే కదా! కార్తీకములో, తమ ధనముతో ఒక బ్రాహ్మణునకు ఉపనయనముతో బాటు వివాహమును కూడా చేయించడం వలన తత్పుణ్యము మరింతగా ఇనుమడిస్తుంది.

**శ్లో ॥ కన్యాదానం తు కార్తిక్యాం య: కుర్యాద్భక్తితో నఘ ।**

**స్వయంపాపై ర్వినిర్ముక్త: పితృణాం బ్రహ్మణ: పదమ్**

కర్తీకములో కన్యాదానమాచరించిన వాడు స్వయముగా వాడుతరించడమేగాక, వాని పితరులందరికీ కూడా బ్రహ్మలోక ప్రాప్తిని కలిగించిన వాడవుతాడు. ఇందుకు నిదర్శనముగా ఒక ఇతిహాసమును చెబుతాను విను.

**సువీరోపాఖ్యానము**

ద్వాపర యుగంలో వంగదేశాన దుర్మార్గుడైన సువీరుడనే రాజు వుండేవాడు. లేడికన్నుల వంటి సోగ కన్నులు గల సుందరాంగి ఒకర్తె అతని భార్యగా వుండేది. దైవ యోగము వలన - సువీరుడు ,దాయాదులచే ఓడింపబడినవాడై,రాజ్యభ్రష్టుడై, అర్ధాంగి యైన సుందరాంగి సహా అడవులలోకి పారిపోయి, కందమూలాదులతో కాలబు గడపసాగాడు. ఇలా వుండగా, అతని భార్య గర్భవతి అయ్యింది. రాజు నర్మదా తీరములో పర్ణశాలను నిర్మించాడు. ఆ పర్ణశాలలోనే అతని రాణి ఒక చక్కటి కుమార్తెను ప్రసవించింది. సర్వ సంపదలూ శత్రువుల పాలై సంతానం కలగడం, పోషణకు చిల్లిగవ్వయినా లేని దరిద్రము, వీటన్నిటినీ పదే పదే తలచెకుంటూ తన పురాకృత కర్మలని నిందించుకుంటూ అతి కష్టం మీద ఆ ఆడకూతురుని పెంచుకోసాగారు సువీర దంపతులు. కాలగమనములో సువీరుని కూతురు చక్కగా ఎదిగి నిజరూప లావణ్య సౌందర్యాదులతో చూసే వారికి నేత్రానందకారిణిగా పరిణమించింది. ఎనిమిదేండ్ల ప్రాయంలోనే ఎంతో మనోహరముగా వున్న ఆమెని చూసి, మోహితుడైన ఒక ముని కుమారుడు - ఆ బాలికను తనకిచ్చి పెండ్లి చేయవలసిందిగా సువీరుని కోరాడు. అందుకా రాజు 'ఋషిపుత్రా! ప్రస్తుతము నేను ఘోరదరిద్రముతో వున్నాను. గనుక నేను కోరినంత ధనాన్ని నువ్వు కన్యాశుల్కముగా సమర్పిచగలిగితే నీ కోరిక తీరుస్తాను' అన్నాడు. ఆ పిమీద మక్కువ మానుకోలేని ముని బాలకుడు - రాజా! నేను కేవలం ముని కుమారుడినైన కారణముగా నీవు అడిగినంత ధనమును తక్షణమే ఇవ్వలేను. తపస్సు చేత, తద్వారా ధనమును సంపాదించి తెచించ ఇస్తాను. అంతవరకు ఈ బాలికను నా నామిత్తమై భద్రపరచి వుంచు అని చెప్పాడు. అందుకు, సువీరుడు అంగీకరించడంతో ఆ నర్మదా తీరబులోనే తపోనిష్ఠుడై, తత్ఫలతంగా అనూహ్యధనరాశిని సాధించి, దానిని తెచ్చి సువీరునికిచ్చాడు. ఆ సొమ్మునకు సంతృప్తి చెందిన రాజు తమ ఇంటి ఆచారము ప్రకారముగా తన కూతురుని ముని యువకునికి ఇచ్చి ఆ అరణ్యములోనే కళ్యాణమును జరిపించేశాడు. ఆ బాలిక భర్తతో కలిసి వెళ్లిపోయింది. తత్కన్యావిక్రయ ద్రవ్యముతో రాజు తన భార్యతో సుఖముగా వుండసాగాడు. తత్ఫలితముగా సువీరుని భార్య గర్భిణియై వళ్లా ఒక ఆడపిల్లను కన్నది. అందుకు రాజు ఆనందించాడు. పెద్దపిల్లను అమ్మి ధనమును రాబట్టినట్టే - పిల్లద్వారా కూడా మరింత ద్రవ్యమును సంపాదించవచ్చునని - సంతోషించాడు. బిడ్డ ఎదుగుతూ వుంది. ఇదిలా వుండాగా - ఒకానొక యతీశ్వరుడు నర్మదా స్నానానికై వచ్చి, అక్కడి పర్ణశాలలో వున్న సువీరుని, అతని భార్యనూ కుమార్తెను చూసి - 'ఓయీ! నేను కౌండిన్య గోత్రజుడైన యతిని - ఈ అరణ్యప్రాంతంలో సంసారయుతంగా వున్న నువ్వెవరివి? అని అడిగాడు. యతీంద్రుడి ప్రశ్నలకు జవాబుగా - అయ్యా! నేను వంగాశాధీశుడైన సువీరుడను, దాయాదుల వలన రాజ్యభ్రష్టుడనై ఇలా అడవిలో జీవిస్తున్నాను.

**శ్లో ॥ న దారిద్య సమం దు:ఖం । నశోక: పుత్రమారణాత్ ।**

**న చ వ్య ధానుగమనేన వియోగ: ప్రియాపహాత్ ॥**

దరిద్రం కన్నా ఏడిపించేది - కొడుకు చావు (లేకపోవడం) కంటే ఏడవలసినదీ - భార్యా (రాజ్యం,భార్యా) వియోగం కన్నా బయటకు ఏడవలేని అంతశ్శల్యంలాంటి దు:ఖం ఒంకేమీ వుండదు. తమకు తెలిసినదే గదా! ప్రస్తుతం నేనా విధమైన మూడు రకాలవిచారాల వలనా అమిత దు:ఖాతుడనై - ఈ విధముగా కందమూల భక్షణములతో ఈ అరణ్యమే శరణ్యముగా బ్రతుకుతున్నాడు. ఈ అరణ్యములోనే తొలి చూలుగా నాకొక కూతురు పుట్టినది. ఆమెనొక మునికుమారునికి విక్రయించి ఆ ధనముతో ప్రస్తుతానికి సుఖముగానే బతుకుతున్నాను. ఇది నా రెండవ కూతురు. ఈమె నా భార్య, నా గురించి ఏ వివరాలు కావాలో అడిగితే చెబుతాను' అన్నాడు సువీరుడు.

సువీరుడిచ్చిన సమాధనానికి ఆశ్చర్యపోతూనే ఆ యతీంద్రుడు "ఓ రాజా! ఎంత పనిచేశావు? మూర్ఖుడవై అగణితమైన పాపాన్నీ పోగు చేసి పెట్టుకున్నావు.

**శ్లో ॥ కన్యా ద్రవ్యేణ యో జీవే దసిపత్రం సగచ్ఛతి దేవాన్ ఋషీన్ పితౄన్ క్యాపి కన్యా ద్రవ్యేణ తర్పయేత్**

**శాపం దాస్యంతి తే సర్వే జన్మ సన్మ న్యపుత్రతామ్ ॥**

ఆడపిల్లని అమ్ముకుని అలా వచ్చిన డబ్బుతో జీవించేవారు, మరణాంతాన - ' అసిపత్రం' అనే నరకము పాలవుతారు. ఆ సొమ్ముతో దేవ, ఋషి, పితృగణాలకు చేసిన అర్చన తర్పణాదుల వలన ఆ దేవ ఋషి పిత్రాదులందరూ కూడానరకాన్ని చవి చూస్తారు. అంతేగాదు - కర్తకు జన్మజన్మలకూ కూడా పుత్ర సంతానముకలగకూడదని శపిస్తారు. ఇక, అలా ఆడపిల్లలను అమ్ముకొని జీవించడమే వృత్తిగా పెట్టుకొన్న వాళ్లు, ఖచ్చితముగా రౌరవనరకములో పడతారు - రాజా!

**శ్లో ॥ సర్వేషా మేవ పాపానాం ప్రాయశ్చిత్తం విదుర్బుధా: ।**

**కన్యావిక్రయ శీలస్య ప్రాయశ్చిత్తం న చోదితమ్ ॥**

అన్ని రకాల పాపాలకూ ఏవో కొన్ని ప్రాయశ్చిత్తాలున్నాయి గాని ఈ కన్యాశుల్కము అనబడే ఆడపిల్లని అమ్మకునే మహాపాపానికి మాత్రం ఏ శాస్త్రములోనూ కూడా ఎటువంటి ప్రాయశ్చిత్తములేదు.

కాబట్టి, 'సువీరా! ఈ కార్తీక మాసములో శుక్లపక్షములో కుమార్తెకు కన్యాదానపూర్వకముగా కళ్యాణం జరిపించు. గంగాది సమస్త తీర్థాలలోనూ స్నానదానాదులు చేయడం వలన కలిగే పుణ్యాన్ని, యధోక్త దక్షిణాయుతముగా లశ్వమేధాది యాగములను చేసిన వాళ్లు పొందే సత్ఫలితాన్నీ పొందుతారు.' అని హితబోధ చేశాడు.

కానీ నీచబుద్ధితో కూడుకొనిన ఆ సువీరుడు, ఆ సజ్జన సద్భోధను కొట్టిపారేస్తూ - బాగా చెప్పావయ్యా బాపడా! పుట్టినందుకు గాను - పుత్రద్వారా గృహ,క్షేత్ర వాసోవసు రత్నాద్యలంకారాదులతో ఈ శరీరాన్ని పుష్టిపరచి సుఖించాలే గాని, ధర్మము-ధర్మము అంటూ కూర్చుంటే ఎలాగ? అసలు ధర్మమంటే ఏమిటి? ఏదో రకంగా డబ్బును సంపాదించి భోగాలు అనుభవించడమే ప్రధానము. పెద్ద పిల్ల విషయములో కంటే అధికముగా ధనమిచ్చేవానికే నా చిన్నపిల్లని కూడా ఇచ్చి పెండ్లి చేసి - నేను కోరుకునే సుఖభోగాలన్నీ అనుభవిస్తాను. అయినా నా విషయాలన్నీ నీకెందుకు? నీ దారిన నువ్వెళ్లు' అని కసిరికొట్టాడు.

**శ్రుతకీర్త్యుపాఖ్యానము**

ఈ సువీరుని పూర్వీకులలో శ్రుతకీర్తి అనే రాజొకడున్నాడు. సమస్త సద్ధర్మ ప్రవక్తా, శతాధిక యాగకర్తా అయిన ఆ శ్రతకీర్తి తన పుణ్యకార్యాల వలన స్వర్గములోని ఇంద్రాదుల చేత గౌరవింపబడుతూ, సమస్త సుఖిలను అనుభవిస్తున్నాడు.

సువీరునికి - యముడు విధించిన శిక్ష కారణముగా యమదూతలు స్వర్గము చేరి - అక్కడ సుఖిస్తున్న శ్రతకీర్తి యొక్క జీవుని పాశబద్ధును చేసి - నరకానికి తీసుకుని వచ్చారు. ఆ చర్యకు ఆశ్చర్యపడిన శ్రతకీర్తి యముని ముంగిట నిలబడి - స్వర్గములో వున్న నన్ను ఇక్కడికోందుకు రప్పించారు? నేను చేసిన పాపమేమిటి? అని నిలదీసి అడిగాడు. మందహాసము చేశాడా మహాధర్ముడు. ఇలా చెప్పసాగాడు. 'శ్రుతకీర్తీ! నువ్వు పుణ్యాత్ముడవే, స్వర్గార్హుడవే, కాని నీ వంశికుడైన సువీరుడనే వాడు కన్యను విక్రయించాడు. అతగాడు చేసిన మహాపాపము వలన అతని వంశాకులైన మీరంతా నరకానికి రావలసి వచ్చినది. అయిన వ్యక్తి గతముగా చేసిన సువీరుని రెండవ కుమార్తె నర్మదానదీ తీరాన గల పర్ణశాలలో తన తల్లితో జీవిస్తూ వుంది. ఆ బిడ్డకింకా వివాహము కాలేదు. కాబట్టి నువ్వు నా అనుగ్రహము వలన దేహివై (భూలోక వాసులు గుర్తించే శరీరి), అక్కడకు వెళ్ళి, అక్కడ యోగ్యుడైన వరునికి ఇచ్చి, కన్యాదాన విధానముగా పెండ్లిని జరిపించు శ్రతకీర్తి! ఎవడైతే కార్తీకమాసములో సర్వాలంకార భూషితయైన కన్యను యోగ్యుడైన వరునికి దానము చేస్తాడో వాడు లోకాధిపతితో తుల్యుడవుతాడు. అలా కన్యాదానమును చేయాలనే సంకల్పము వుడీ కూడా సంతానము లేని వాడు - బ్రాహ్మణ కన్యాదానానికిగాను కన్యాదానం అందుకోబోతున్న బ్రాహ్మణునకుగాని ధనసహాయమును చేసినట్లయితే ఆ ధనదాత కన్యాదాత పొందే ఫలాన్నే పొందుతారు. అంతేకాదు -స్వలాభాసేక్షా రహితులై రెండు పాడి ఆవులను చెల్లించి, కన్యను కొని, ఆ కన్యను చక్కటి వరునికిచ్చి పెండ్లి చేసే వారు కూడా కన్యాదాన ఫలాన్ని పొందుతారు. కాబట్టి, ఓ శ్రుతకీర్తి! నీవు తక్షణమే భూలోకానికి వెళ్లి, సువీరుని దితీయ కుమారెను ఎవరైనా సద్బ్రాహ్మణునకు కన్యామూలముగా దానము చేసినట్లయితే - తద్వారా నువ్వూ, నీ పూర్వీకులూ , ఈ సువీరీదులు కూడా నరకము నుండి విముక్తి పొందుతారు' అని చెప్పాడు.

ధర్ముని అనుగ్రహము వలన దేహధారియైన శ్రుతకీర్తి, వెనువెంటనే భూలోకములోని నర్మదా నదీ తీరాన్ని చేరి, అక్కడి పర్ణశాలలో వున్న సువీరుని భార్యకు హితవులు గరిపి, వారి ద్వితీయ సంతానమైన ఆడపిల్లను సువర్ణాభరణ భూషితను చేసి, శివప్రీతిగా, 'శివార్పణమస్తు' అనుకుంటూ ఒకానొక బ్రాహ్మణునికి కన్యాదానముగా అర్పించాడు. ఆ పుణ్యమహిమ వలన సువీరుడు - నరకపీడా విముక్తుడై, స్వర్గమును చేరి తన వారిని కలిసి సుఖించసాగాడు. కాబట్టి ఓ జనక మహారాజా ! కార్తీకమాసములో కన్యాదానము చేసేవాడు, సర్వపాపాలనూ నశింపచేసుకుంటా నడంలో ఏ మాత్రమూ సందేహం లేదయ్యా! కన్యామూల్యాన్ని చెల్లించలేని వారు వివాహార్థము మాట సహాయమును చేసినప్పటికీ కూడా అమితమైన పుణ్యాన్ని పొందుతారు. రాజా! ఎవరైతే కార్తీక మాసములో యధావిధిగా కార్తీక వ్రతాన్ని ఆచరిస్తారో వాళ్లు స్వర్గాన్ని , ఆచరించని వాళ్లు నరకాన్ని పొందుతారనడంలో ఏ మాత్రం సందేహము లేదని గుర్తించు.

(తరువాయి రేపటి సంచికలో)

## పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవం సందర్భంగా పోలీస్ బ్యాండ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి, నాలుగు రోడ్లు జంక్షన్ వద్ద పోలీసు అమరుల వారోత్సవాలు ముగింపును పురస్కరించుకుని అనకాపల్లి పోలీసు లు ఆదివారం బ్యాండ్ మేళం నిర్వహించారు. జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ బాండ్ ను డాక్టర్ హిమ శేఖర్ డిగ్రీ కాలేజ్ డైరెక్టర్ పరమేశ్వరరావు.ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో అమరులైన పోలీసుల సేవలను కొనియాడారు. వారి త్యాగాలను స్మరిస్తూ, ప్రతి ఏటా పోలీసు అమరవీరుల వారోత్సవాలను నిర్వహిం చడం అనవాయితీగా వస్తోందన్నారు. శాంతిభద్ర తల పరిరక్షణలో ఎంతో మంది పోలీసులు అమరు లయ్యారన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాల న్నారు. అమరులైన పోలీసులకు జోహార్లు అర్పించారు. అనకాపల్లి టౌన్ ఎస్ఐ సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది, ప్రజలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# స్పందన అర్జీలు సకాలంలో పరిష్కరించాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** స్పందన అర్జీలు సకాలంలో గడువు లోపల పరిష్కరించాలని సంయుక్త కలెక్టర్ ఓ. ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఓ. ఆనంద్, రెవిన్యూ దివిజనల్ అధికారి కె. హేమలత ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వచ్చిన అర్జీలు పరిష్కారానికి సంబంధిత అధికారులతో వెంటనే మాట్లాడి పరిష్కరించాలని తెలిపారు. మండల స్థాయి సమస్యలపై అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత,సామాజిక సమస్యలను పరిస్కరించాలని కోరుతూ అర్జీలు అందజేశారు. స్పందన కార్యక్రమంలో 160 దరఖాస్తులు అందాయి.స్పందన కార్యక్రమంలో సీతానగరం మండలం నిడగల్ల గ్రామస్తులు క్వారీలు వలన అనారోగ్యానికి గురవుతున్నా కారణంగా క్వారీలను మూసివేయాలని పి.శ్రీనివాసరావు అర్జీ అందజేశారు.పార్వతీపురం పట్టణానికి చెందిన కే.రాజు స్మశాన వాటిక పనులు సక్రమంగా జరగడం లేదని దానివలన ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారని స్మశాన వాటిక పనులు త్వరగా పూర్తి చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.సాలూరు మండలం పగులుచెన్నూరు గ్రామానికి గత మూడు సంవత్సరాలుగా ఫీల్డ్ అసిస్టెంట్ లేనందున గ్రామానికి చెందిన కే.మంగులు కు ఫీల్డ్ అసిస్టెంట్ పోస్ట్ ను ఇప్పించవలసినదిగా గ్రామస్తులు కోరారు.పార్వతిపురం మండలం వెంకంపేట గ్రామ పంచాయతీ పరిధిలో వెంకమ్మ చెరువునుండి పారుగెడ్డ అక్రమణలు తొలగించాలని ఎం.సూర్యనారాయణ దరఖాస్తు అందజేశారు.గరుగుబిల్లి మండలం పెద్దూరు గ్రామానికి చెందిన వి.లక్ష్మి తన సాగులో గల ప్రభుత్వ భూమికి డి పట్టా ఇప్పించాలని కోరారు. సీతానగరం మండలం సూరంపేట గ్రామానికి చెందిన ఎం.మాధవ నాయుడు సదరం సర్టిఫికెట్ మంజూరు చేయాలని కోరారు. మక్కువ మండలం మర్రివానివలస గ్రామానికి చెందిన కె.నూకందొర సర్వే నంబర్ 795-63-6 లో గల తన యొక్క భూమిని రీ సర్వే చేయాలని కోరారుపార్వతీపురం మండలం కొత్తవలస గ్రామానికి చెందిన పి.విజయలక్ష్మి తమ భూమికిపట్టాదారు పాస్ బుక్, భూమి యాజమాన్య హక్కు పుస్తకంఇప్పించవలసిందిగా కోరారు. పార్వతీపురం పట్టణానికి చెందిన బి.ఉమామహేశ్వరి ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ మంజూరు చేయాలని కోరారు.

## కార్యకర్త కుటుంబానికి అలజంగి పరామర్శ



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం పురపాలక సంఘం కొత్తవలస ప్రాంతానికి చెందిన వైసీపీ కార్యకర్త అమ్మగారు సోమవారం అనారోగ్య కారణంగా స్వర్గస్థులు అయిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు కౌన్సిల్ సమావేశం ముగిసిన వెంటనే స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి కొత్తవలసలో గల కార్యకర్త ఇంటికి వెళ్లి వారి అమ్మగారి చిత్ర పఠానికి పూల మాల వేసి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.

## కలెక్టరేట్‌లో పటేల్ జయంతి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సర్దార్ వల్లభాయ్ పటేల్ 147 వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ కె. యస్.విశ్వనాథన్ సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ దేశ సమైక్యతకు కారకులైన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని అక్టోబర్ 31న "జాతీయ ఐక్యతా దినోత్సవం" గా జరుపుకుంటున్నట్లు తెలిపారు. దేశ ప్రజలందరికి ఐక్యతా భావాన్ని కలిగించిన సర్దార్ పటేల్ ఆదర్శప్రాయుడని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ తో పాటు డిప్యూటీ కలెక్టర్లు జ్యోతి మాధవి, అనిత, డిఎం&హెచ్ఓ కె.విజయలక్ష్మి జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఏఐటీయూసీ 103వ వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకొని ఏఐటి యుసి పతాకాన్ని అనకాపల్లి జిల్లా కన్వీనర్ వై. ఎన్. భద్రం, రైల్వే స్టేషన్ వద్ద శ్రీరామదాసు. అబ్బులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు కోన లక్ష్మణ, జిల్లా కన్వీనర్ వై. ఎన్. భద్రం మాట్లాడుతూ 103 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగినటువంటి భారతదేశంలో మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటీయూసీ అని అన్నారు ఆనాడు బ్రిటీ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా కార్మికులందరినీ ఒక తాటి మీదకి తీసుకువచ్చి పోరాటం నిర్వహించిందని ఎందరో మహానుభావులు వాళ్ల ప్రాణ త్యాగాలని తృణప్రాయం అర్పించడం జరిగిందని కానీ నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తూ కార్మిక చట్టాన్ని రద్దుచేసి ఆనందాన్ని పొందుతున్నాయని ఆయన అన్నారు దేశ సంపద మొత్తాన్ని బిజెపి ప్రభుత్వం ఆదా నీ అంబానీ లాంటి వ్యక్తులకి తాకట్టు పెడతా అనిదీని ఏఐటీయూసీ గా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని రానున్న కాలంలో కార్మిక వర్గాన్ని చైతన్యవంతులను చేస్తూ పోరాటాలు ముందుకు కొనసాగిస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఒమ్మి. సైదులు, కొలుసు. రాం బాబు, దాసరి. వాసు, కె. నాయుడు, చివ్వేటి. నేస్తాలు,పిన్నింటి. రాజు, చిట్టిబాబు, బాలరాజు, ఆడారి సత్తిబాబు,తదితరులు పాల్గొన్నారు.

## జల్లెళ్ళమూడి అమ్మవారి సేవా సమితి ఆధ్వర్యంలో 450వ రోజు నిత్య అన్నదాన కార్యక్రమం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** అన్నదానం కార్యక్రమంలో ముఖ్య అతిధులగా ఎమ్మెల్యే అలజంగి జోగారావు పాల్గొన్నారు.ఆయన చేతులు మీదుగా అనాధలకు వస్త్రదానం, అన్నదానం ఘనంగా నిర్వహించారు.పార్వతిపురం మన్యం జిల్లా కేంద్రంలో గల జిల్లా ఆసుపత్రి ఆవరణంలో జల్లెళ్ళమూడి అమ్మవారి సేవా సమితి ఆధ్వర్యంలో గత 449 రోజులుగా రోగులకు, సహాయకులకు, అనాధలకు నిర్వహిస్తూ వస్తున్న నిత్యాన్నదాన కార్యక్రమం నేడు 450 రోజు జరుపుకుంటున్న సందర్భంగా ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే అలజంగి జోగారావు ని సేవా సమితి సభ్యులు ఆహ్వానించగా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆసుపత్రి వైద్యాధికారిని డాక్టర్ వి వాగ్దేవి మరియు సేవా సమితి సభ్యులతో కలిసి అనాధలకు వస్త్ర దానం చేయటం జరిగినది. అలానే రోగుల సహాయకులకు, పేదవారి కొరకు నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో భాగంగా ఆహార పొట్లాలను అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సేవాసమితి సభ్యులు నిత్యం కార్యక్రమం ద్వారా వందలాదిమందికి రోజు ఆహారం అందించడం గొప్ప విషయం అని భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు సేవా సమితి సభ్యుల ద్వారా ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి గౌ, సభ్యులు, వైద్యులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్పందనలో 175 అర్జీలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి ప్రజల నుండి దరఖాస్తులు ఫిర్యాదులు స్వీకరించారు. స్పందన కార్యక్రమానికి 175 అర్జీలు వచ్చాయి. జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి, ముఖ్య ప్రణాళిక అధికారి రామారావు స్పందన అర్జీలను స్వీకరించారు. సిపిఓ రామారావు వికలాంగుల వద్దకు వచ్చి దరఖాస్తులు స్వీకరించారు.

# పార్వతీపురంలో ముగ్గురు టీడీపీ నేతల సస్పెన్షన్



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** కురుపాం నియోజకవర్గం టి డి పి నాయకులు దత్తి లక్ష్మణ, ద్వారపురెడ్డి సత్యన్నారాయణ, బిడ్డిక తమ్మయ్య ను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు అరుకు పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. సోమవారం పార్వతీపురం జిల్లా పార్టీ టిడిపి కార్యాలయంలో సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అరకు పార్లమెంట్ జిల్లా అధ్యక్షురాలు గుమ్మడి సంధ్యారాణి, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ద్వారపూడి జగదీష్, ఎమ్మెల్సీ శత్రుచర్ల విజయరామరాజుల ఆధ్వర్యంలో నాలుగు నియోజకవర్గాల నాయకులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ ఎంత పంట నష్టం జరిగినా, ప్రాణాలు పోతున్నా గజరాజులను జిల్లాలో నుంచి తరలించకుండా అలసత్వం వహిస్తున్నఅధికారులు, ప్రజాప్రతినిధులునిద్ర పోతున్నారని అన్నారు.తోటపల్లి నిర్వాసితులకు అందరికీ నష్టపరిహారం ఇవ్వలేదు వెంటనే నష్ట పరిహారం చెల్లించాలన్నారు.వైజాగ్ లో రుషికొండను బోడి కొండ చేసి వైసిపి నాయకులు భూ కబ్జాలు చేస్తున్నారని ఆరోపించారు.వైసీపీ నాయకుల కబ్జాలపై ప్రశ్నిస్తే పోలీసులు తో అక్రమ అరెస్టులు చేయిస్తున్నరన్నారు. ఎమ్మెల్సి విజయరామరాజు మాట్లాడుతూ ఇన్చార్జిలికి వ్యతిరేకంగా కార్యక్రమాలు చేస్తున్న సందర్భంగా ఐదు మండలాల నాయకులు నిర్ణయం మేరకు దత్తి లక్ష్మణరావు, ద్వారపురెడ్డి సత్యనారాయణ, బిడ్డిక తమ్మయ్య పై సస్పెన్షన్ చేస్తున్నామని అన్నారు.

## మహిళల ఉపాధి కోసం టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన రోటరీ సంస్థ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రోటరీ సంస్థ రోటరీ ఫౌండేషన్ నిధులతో నాగులపల్లి మహిళలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో టైలరింగ్ శిక్షణా కేంద్రాన్ని, జన శిక్షణ సంస్థ ట్రైనర్ గా నిర్వహించే కేంద్రాన్ని నాగులపల్లి పాల కేంద్రంలో ఏర్పాటు చేసింది . ఈ శిక్షణా కేంద్రాన్ని రోటరీ పి డి జి ఎం జగదీశ్వరరావు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జన శిక్షణ సంస్థ డైరెక్టర్ సిహెచ్ అప్పలనాయుడు విశాఖ డైరీ డైరెక్టర్ బుజ్జి .సెక్రటరీ .బి శివ రోటరీ సభ్యులు డి ఏ నాయుడు బుద్ధ రమణాజీ డి శ్రీనివాసరావు, శిక్షణ కేంద్రం ట్రైనర్ దేవి పాల్గొన్నారు. ఈ శిక్షణ 90 రోజులు పాటు 45 మంది పేద మహిళలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది శిక్షణ అనంతరం ఎలక్ట్రికల్ మోటార్ తో కూడిన కుట్టు మిషన్ ని ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది దీని ద్వారా మహిళలకు ఉపాధి కలుగు తుందనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.

### ఫార్మాలో అప్లికేషన్లలో ఉపయోగించే ఐసోప్రొపైల్ ఆల్కహాల్ (ఐపిఎ) IPA ఇండియా ఫార్మకోపియా (IP) సర్టిఫికేషన్ని ఉపయోగించడాన్ని ప్రభుత్వం తప్పనిసరి చేయాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దిగుమతి చేసుకున్న ఐపిఎ వాడకం ప్రమాదాలతో నిండి ఉన్నందున, కేంద్ర ప్రభుత్వం ఫార్మా అప్లికేషన్లలో ఉపయోగించే ఐసోప్రొపైల్ ఆల్కహాల్స్ (ఐపిఎ) కోసం ఇండియన్ ఫార్మాకోపీయా (ఐపి) సర్టిఫికేషన్ తప్పనిసరి చేయాలి.

UV శోషణ పరీక్ష, అసంతృప్త హైడ్రోకార్బన్‌ల గుర్తింపు మరియు వేగంగా కర్బనీకరించదగిన పదార్థం వంటి ఫార్మకోపియా ప్రమాణాలలో కవర్ చేయబడిన వివిధ క్లిష్టమైన పారామితులను చౌకగా దిగుమతి చేసుకున్న IPA విఫలమైందని భారతీయ IPA తయారీదారులు ఆరోపిస్తున్నారు. అటువంటి సబ్-స్టాండర్డ్ నాన్-ఫార్మా గ్రేడ్ IPA యొక్క ఉపయోగం మిలియన్ల మంది భారతీయ వినియోగదారులను తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాలకు గురిచేసే ఔషధ నాణ్యతను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుందని వారు జోడించారు. ఇది దేశ ఫార్మా పరిశ్రమ ప్రతిష్టను కూడా దెబ్బతీస్తుంది.. "కలుషితమైన దగ్గు సిరప్ కారణంగా గాంబియాలో ఇటీవల జరిగిన సంఘటన, ఒక భారతీయ కంపెనీ నుండి ఉద్భవించింది, కలుషితమైన ముడి పదార్థాలను ఫార్మా పరిశ్రమ ఎలా ఉపయోగిస్తుందో హైలైట్ చేస్తుంది. ఔషధాల నాణ్యతలో తీవ్రంగా రాజీపడుతోంది మరియు భారతదేశంలోనే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా కూడా మిలియన్ల మంది ప్రాణాలను పణంగా పెడుతోంది.

ఈ సంఘటన భారతదేశ ఫార్మాసి ప్రతిష్ట మసకబారింది. ఈ ప్రత్యేక సందర్భంలో, WHO ఇప్పటికే భారతీయ కంపెనీకి వ్యతిరేకంగా ప్రపంచ హెచ్చరికలను జారీ చేసింది. ప్రతిస్పందనగా, మహారాష్ట్ర మరియు కర్ణాటక వంటి వివిధ FDA అధికారులు కూడా జారీ చేశారు.

# ఇంచార్జ్ సూపర్వైజర్ పోస్టులను నిలుపుదల చేయాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఇంచార్జి సూపెర్వైజర్ పోస్టులను నిలుపుదల చేయాలనీ రెగ్యులర్ సూపర్వైజర్ పోస్టులను పారదర్శకంగా భర్తీ చేయాలని అంగన్వాడీ యూనియన్ లీడర్ బలగ రాధ అన్నారు. సోమవారం అంగన్వాడీ సిబ్బంది తో పార్వతీపురం గ్రీవెన్స్ లో ఆర్డీవో కు ఐసిడిఎస్ పిడి కి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ నాయకురాలు,బలగ రాధ,ఐద్వ నాయకులు మాట్లాడుతూ గ్రేటు 2 అంగన్వాడి సూపర్వైజర్లు రాతపరీక్షలో అక్రమాలు తొలగించాలని అనేకమంది వర్కర్లు కోర్టుకు వెళ్లడం జరిగింది. అయితే కోర్టు తీర్పు రాకముందే ఇంచార్జ్ సూపర్వైజర్స్ గా నియమిస్తున్నామని ప్రభుత్వం ప్రకటన చేసింది కోర్టు తీర్పు వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి తప్ప ఇలా అంగన్వాడీలపై పని భారం పెంచి తక్కువ వేతనంతో కాంట్రాక్టు పద్ధతిలో ఎక్కువ పని చేయించాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది రాష్ట్ర ప్రభుత్వం 2017 లో సర్క్యులర్ జారీ చేసింది ఇన్చార్జ్ సూపర్వైజర్ నియమించి కనీసం వారికి ఇస్తామన్న 2500 వేతనం కూడా ఇవ్వకుండా వేతనం లేని వ్యక్తి చాకిరి చేయించుకొని వారిని మోసం చేశారు ఇప్పుడు మరల అంగన్వాడీలను అదే పద్ధతిలో ఇన్చార్జి సూపర్వైజర్లుగా నియమించాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది రెగ్యులర్ సూపర్వైజర్ లను నియామక ప్రక్రియ కోర్టులో ఉన్నందున కోర్టు తీర్పు వచ్చే వరకు ఇన్చార్జి సూపర్వైజర్ లను నియామకాన్ని ఆపాలని పారదర్శకంగా గ్రేట్ టు సూపర్వైజర్ పోస్ట్ భర్తీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం ఈ కార్యక్రమంలో మన్యం జిల్లా యూనియన్ కార్యదర్శి జి జ్యోతిలక్ష్మి యూనియన్ నాయకులు బి రాధ సిహెచ్ గౌరమ్మ బి శశికళ వి ధర్మవతి ఇందిరా పాల్గొన్నారు

# డిల్లీలో అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీలు



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** పాతకర్ణవానిపాలెంలో అంతర్జాతీయ కిక్ భాక్లింగ్ పోటీలకు ఎంపికైన నగర క్రీడాకారులకు అర్హత ధృవపత్రాలను కిక్ భాక్సింగ్ సంస్థ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బీజేపి నేత కరణంరెడ్డి నరసింగరావు అందజేసి అభినందించారు. నరసింగరావు మాట్లాడుతూ న్యూడిల్లీ తల్కటోరా ఇండోర్ స్టేడియంలో నవంబరు నెల 2వ తేదీ నుండి 6వ తేదీ వరకు అంతర్జాతీయ స్థాయి కిక్ భాక్సింగ్ పోటీలు జరగనున్నాయని, ప్రపంచ వ్యాప్తంగా 20 దేశాలకు చెందిన క్రీడాకారులు తలపడనున్నారని అన్నారు. ఆంధ్ర రాష్ట్రం నుండి 11 మంది ఎంకయ్యారని వారికి అర్హత పత్రాలను అందజేసామని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు టెంకి దుర్గ మాట్లాడుతూ క్రీడాకారులకు రవాణా ఖర్చులు సంఘం తరపున ఏర్పాటు చేసామని అన్నివిదాల సహకరించిన కేఎన్ఆర్ కి ధన్యవాదాలు తెలిపారు. పోటీలలో గెలుపొంది రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తీసుకొని రావాలని కేఎన్ఆర్ అన్నారు. కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# గడియారం తిప్పేవారి జీవితానికి ఆసరా ఇవ్వండి



ఇతని పేరు దేవు వెంకటేశ్వరరావు, వయస్సు 53 సంవత్సరాలు, పాలకొండ లో పుట్టి పెరిగారు. ఇంటర్మీడియట్ వరకు చదువుకున్నారు. తండ్రి రాజారావు. వృత్తి గోడ గడియరాలు ,చేతి వాచీలు బాగు చేయడం. షాప్ పెట్టుకొని స్థోమత లేక రోడ్డు పక్కన గత 10 ఏళ్లుగా శ్రీకాకుళం తాసిల్దార్ ఆఫీసు గోడ పక్కన చిన్న అద్దాల పెట్టే పెట్టుకొని జీవిస్తున్నారు. ఆగిపోయిన గడియారం ముళ్ళు ముందుకు నడిపిస్తున్నారు. వీళ్ల జీవిత చక్రం మాత్రం ముందుకు నడవడం లేదు. ఒకప్పుడు చేతి వాచీ లేని యువకులు, గోడ గడియారం లేని ఇల్లు వుండేవి కాదు..కాలం మారింది ఎలక్ట్రానిక్ రంగం వచ్చింది. ఈ వృత్తులకు డిమాండ్ తగ్గింది. సెల్ ఫోన్ లు వచ్చాక చేతి గడియారము, గోడ గడియారం అందాలు అవసరం లేకుండా పోయింది. గడియారం ముళ్ల గంటలు కొట్టడం మరిచి పోయాయి. సెల్ ఫోన్‌లో గడియారం మోగుతుంది .వాచీ మెకానిక్‌ల బ్రతుకు బండి ముందుకు తిరగడం లేదు. అర్థికంగా బాగా చిదిగి ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. ఇటువంటి వారికి ఆదుకోవడానికి ప్రభుత్వం ముందుకు రావాలి. బ్యాంక్ లు రుణ సహాయం అందచేస్తే జీవితం మెరుగు పడుతుంది. ప్రగతి.

# పాడేరులో కలెక్టరేట్‌లో సర్దార్ పటేల్ జయంతి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** మనమందరమూ ఐక్యతగా ఉంటూ మన ఐక్యతను దేశానికే కాకుండా ప్రపంచానికి చాటిచెప్పాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మ దినాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పటేల్ చిత్రపటానికి కలెక్టర్ పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత తొలి హెూం శాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా పనిచేసిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ అని గుర్తు చేసారు. నేడు ఆయన 147వ జయంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా జయంతి వేడుకలను, సమైక్యతా ర్యాలీలను నిర్వహించు కుంటున్నామన్నారు. దాదాపు 565 స్వయం పాలక రాచరిక రాష్ట్రాలను 1947 భారత స్వాతంత్ర్య చట్టం ద్వారా విలీనం చేసేందుకు ఒప్పించిన ఘనత ఆయనదన్నారు. స్వతంత్ర దేశంలో జాతీయ సమైక్యత పట్ల అతని గల నిబద్ధత,స్ఫూర్తికి భారతదేశపు ఉక్కు మనిషి అనే పేరు తెచ్చిపెట్టిందని గుర్తుచేశారు. అటువంటి మహనీయుని కృషి, దీక్ష, పట్టుదలను స్మరించుకుంటూ దేశ సమగ్రతకు, ఐక్యతకు, భద్రతకు మనమంతా కృషి చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలనాధికారి రామ మోహన్ రావు, జిల్లా పౌర సంబందాలాదికారి పి. గోవింద రాజులు, పలువురు జిల్లా అధికారులు, కలెక్టరేట్ లోని వివిధ స్థాయిల సిబ్బంది పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** పాడేరు లక్ష్మి ప్రసన్న జూనియర్ కళాశాలలో ఉక్కు మనిషి సర్ధార్ వల్లభాయ్ జయంతిని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ గెమ్మెలి కళ్యాణ్ ఆధ్వర్యంలో లిజాతీయ ఐక్యతా దినోత్సవంలి గా నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ఏబీవీపీ గిరిజన విద్యార్థుల విభాగం రాష్ట్ర కన్వీనర్ అంగనైని ఆనంద్ మాట్లాడుతూ "వల్లభాయ్ పటేల్ జీవితాన్ని ప్రస్తుత యువత ఆదర్శంగా తీసుకోవాలని, అదేవిధంగా ఈ దేశాన్ని భౌగోళికంగా, సాంస్కృతికంగా ఐక్యత పరచారని, అదేవిధంగా తన కృషితో, రాజనీతితో దాదాపు 550 రాజ్య సంస్థనాలను స్వతంత్ర భారతంలో విలనం చేసి దేశాన్ని సమైక్యంగా నిలబెట్టిన మహనీయులు వల్లభాయ్ పటేల్. అదేవిధంగా భారత రాజ్యాంగంను పటిష్ట పరచడంలో ఆయన పాత్ర అమోఘం. ఒకానొక సమయంలో భారత కాంగ్రెస్ అధ్యక్షుడిగా అవకాశం వస్తే దానిని వదులుకుని నెహ్రూ గారికి అప్పజెప్పడం జరిగింది. ఈ అధ్యక్ష పదవిలో ఉంటే ఈ దేశానికి ప్రథమ ప్రధానిగా అవుతారని తెలిసి కూడా పదవులకు దూరంగా దేశ సమైక్యత కోసం పదవులు ముఖ్యం కాదని నిరూపించిన గొప్ప త్యాగశీలి. ప్రస్తుత సమాజం వీరిని ఆదర్శంగా తీసుకోవాలని వారు అన్నారు" అనంతరం సర్ధార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అల్లంగి మహేష్ బాబు, ఏబీవీపీ నగర కార్యవర్గ సభ్యులు బోండా దివాన్ కుమార్, యస్ సంతోష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సంగీత ప్రియులను విశేషంగా అలరించిన ఎస్పీ బాలు సంగీత విభావరి






**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ సాంస్కృతిక సంస్థ డైమండ్ హిట్స్ స్థానిక రింగ్ రోడ్ లో ఉన్న పెంటకోట కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన గాన గంధర్వ పద్మ విభూషణ్ ఎస్పీ బాలసుబ్రమణ్యం సినీ సంగీత విభావరి కార్యక్రమం సంగీత ప్రియులను విశేషంగా కట్టుకుంది. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ గాయకుడు రాము, హైదరాబాద్ గాయని నాద ప్రియ ఆలపించిన సినీ గీతాలు ఆబాల గోపాలాన్ని అలరించాయి. డైమండ్ హిట్స్ చైర్మన్ దాడి రత్నాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని చెన్నై కు చెందిన గాయకుడు రాము జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ 43 సంవత్సరాలుగా డైమండ్ హిట్స్ సంస్థ వ్యవస్థాపకులు దాడి వీరభద్రరావు నేతృత్వంలో దేశంలోని అనేకమంది ప్రఖ్యాతి చెందిన కళాకారులను అనకాపల్లి ప్రజలకు పరిచయం చేశారని అన్నారు. మంగళంపల్లి బాల మురళీకృష్ణ, ప్రముఖ వైన్ లిస్ట్ చిట్టిబాబు, వేణుగానం నంజప్ప, మృదంగ విద్వాంసులు ఎల్లా వెంకటేశ్వరరావు, వంటి వివిధ కళలలో నైపుణ్యం ఉన్న కళాకారులతో పాటు, ప్రముఖ సినీ నటులు దర్శకులు బాలకృష్ణ, కె విశ్వనాథ్, దాసరి నారాయణరావు, బి గోపాల్, ఊర్వశి శారద, జయప్రద వంటి కళాకారులను డైమండ్ హిట్స్ ద్వారా పట్టణ ప్రజలకు పరిచయం చేశారు. అలాగే ప్రముఖ దర్శకులు ఎల్వి ప్రసాద్ పి పుల్లయ్య నారాయణరావు వంటి కళాకారులతో భారత చలనచిత్ర స్వర్ణోత్సవాలను అనకా పల్లిలో జరిపిన ఘనత డైమండ్ హిట్స్ కే దక్కింది అన్నారు. కార్యక్రమంలో రాములపించిన పుణ్యభూమి నాదేశం నమో నమామి, కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు, ఏదివిలో విరిసిన పారిజాతమో, అంతర్యామి అలసితి సొలసితి, కుర్రాల్లోయ్ కుర్రాళ్ళు, నాద ప్రియ వెన్నెల్లో గోదారి అందం వంటి గీతాలతో పాటు జగదేకవీరుని కథ చిత్రంలోని శివ శంకరి గీతాన్ని ఆలపించి కరతాల ధ్వనులతో ప్రేక్షకుల ప్రశంసలందుకున్నారు. కార్యక్రమంలో గాయని గాయకులు రాము నాదప్రియ లను డైమండ్ హిట్స్ అధినేత దాడి వీరభద్రరావు సంస్థ ఘనంగా సత్కరించి ఎస్పీ బాల సుబ్రమణ్యం చిత్రపటాలను జ్ఞాపికలుగా అందజేశారు. అలాగే సంగీత సహకారాన్ని అందించిన ఇంద్రగంటి శ్రీనివాస్ ఆర్కెస్ట్రా బృందాన్ని రత్నాకర్ సత్కరించారు. కార్యక్రమంలో కర్రీ దివాకర్ రావు, పెంటకోట నర్సింగరావు , శిలపర శెట్టి బాబి తదితరులు పాల్గొన్నారు.

# చదువులో, ఆటల్లో, పనిలో కష్టపడండి




**పాడేరు, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో యువత అధికంగా ఉన్నారని, వారికి అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. సోమవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మ దినం సందర్భంగా స్థానిక తలారిసింగి కూడలి వద్ద జిల్లా కలెక్టర్ స్థానిక శాసనసభ్యులు కే భాగ్యలక్ష్మి తో కలసి జాతీయ సమైక్యతా ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సమైక్యతా ర్యాలీ ఐటిడిఎ మీదుగా అంబేద్కర్ కూడలి వరకు సాగింది. అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన మానవ హారం ను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ యువత చదువులో, ఆటల్లో, పనిలో కష్టపడాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని ప్రతి ఏట జరుపుకుంటున్నామని అందులో భాగంగా ఐక్యత ర్యాలీలు చేపట్టి దేశమంతా ఒక్కటే అని చాటి చెప్పడమే ముఖ్యోద్దేశమని కలెక్టర్ వివరించారు.

పాడేరు శాశనసభ్యులు కే. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ, ఐరన్ మ్యాన్ అఫ్ ది ఇండియా గా పిలవబడే సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మ దినాన్ని పురష్కరించుకొని ఈ సమైక్యతా ర్యాలీని చేపట్టడం జరిగిందని, యువత ఆరోగ్యంగా ఉండాలని, ఇటువంటి ర్యాలీలు యువతలో స్ఫూర్తి ని%శీ%పుతాయని, జాతీయ సమైక్యతకు తోడ్పతుడుందని వివరించారు.

ఈ ర్యాలీలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, సంయుక్త కలెక్టర్ జే. శివ శ్రీనివాసు, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాల కృష్ణ సబ్ కలెక్టర్ వి. అభిషేక్, పెద్ద ఎత్తున విద్యార్థినీ, విద్యార్థులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ముంచంగిపుట్ మండలంలో తెదేపా నేత పర్యటన



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ముంచంగిపుట్టు మండలం జర్జుల పంచాయితి బలడ సిందిపుట్టు గ్రామంలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ గారి ఆదేశాల మేరకు మండల టీడీపీ నాయకులు అధ్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ పాంగి శాస్త్రిబాబు మాట్లాడుతూ మండలంలో ఏ గ్రామాలలో పర్యటించిన ఎక్కడ అభివృద్ధి లేదని సమస్యలే దర్శనం ఇస్తున్నాయని బలడ సిందిపుట్టు గ్రామంలో రోడ్డు సౌకర్యం కల్పించాలని అదే విధంగా మంచినీటి సౌకర్యం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గ్రామాలలో కనీసం సిసి రోడ్డు,డ్రైనేజ్ మంచినీటి సమస్యలు పరిష్కరించలేని దుస్తితిలో రాష్ట్ర వైసిపి ప్రభుత్వం ఉందని ప్రజలందరు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పాదయాత్రలో ఇచ్చిన హామీలు అమలు చేయడం మర్చిన జగన్ ప్రభుత్వమని గిరిజన పక్షపాతి అని గొప్పలు చెప్పడానికే తప్ప గిరిజనులకు చేసిందేమీ లేదనీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్ళించడం చాలా దుర్మార్గమని రాష్ట్రంలో ప్రజలందరు వైసిపి ప్రభుత్వనికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ గెలవటం ఖాయమని శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రిగా చేయాలని ప్రతి ఒక్కరూ ఎదురు చూస్తున్నారని గడప గడపకు మన ప్రభుత్వం అని వైసిపి ప్రభుత్వ ఎమ్మెల్యేలు గ్రామాలలో వెళ్ళి సమస్యలు పరిష్కరించలేని స్థితిలో ఉన్నారని పాంగి శాస్త్రి బాబు అన్నారు ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ శాస్త్రిబాబు,టీడిపి మండల సీనియర్ నాయకులు నీలకంతం పాత్రో,చిరంజీవి, k. రామదాసు,సూర్యనారాయణ అర్జున్, k.ధన్ను ,v. మహాదేవ్ %జూ%.నుంకర్రన్న, b.సోద,సోమార, మాజీ సర్పంచ్ డాల్లిమ్మ,నొందో, తింగరు, చందర్ తదితరులు గ్రామస్తులు మహిళలు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముంచంగిపుట్ మండలంలో తెదేపా నేత పర్యటన




**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** న్యాయవాదులకు రక్షణ కల్పించాలని, హిందూపురంలో అడ్వకేట్ కమిషనర్ మరియు పిటిషనర్ తరపు న్యాయవాదు లపై దాడికి పాల్పడిన పోలీసులపై చర్యలు తీసుకోవాల నీ డిమాండ్ చేస్తూ సోమవారం పిఠాపురంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా దాడికి పాల్పడిన పోలీసులను తక్షణం సస్పెండ్ చేయాలని, న్యాయ విచారణ నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలనీ ,ఇటువంటి చర్యలు మరలా జరగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. న్యాయవాదులకు రక్షణ, సంక్షేమ చట్టం చేయాలి. న్యాయవాదులపై జరిగిన దాడికి నిరసనగా చేపట్టిన కార్యక్రమానికి న్యాయవాదులంతా హాజరైనిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు )జిల్లా కార్యదర్శి గుదిమెళ్ళ శ్రీ భాస్కరాచార్యులు మాట్లాడుతూ న్యాయవాదులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, న్యాయవాదులకు రక్షణ కరువైందని ఇటీవల కాలంలో న్యాయవాదులపై దాడులు ఆందోళనకు గురి చేస్తున్నాయని అన్నారు. ప్రజాసామికవాదులు ఇటువంటి దాడులను ఖండించాల్సిన అవసరం ఉందని తెలిపారు. సీనియర్ న్యాయవాది కె.వి వర్మ మాట్లాడుతూ చట్ట ప్రకారం వ్యవహరించాల్సిన పోలీసులు ఇష్టం వచ్చినట్లు వ్యవహరించడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, బి ఎల్ దొర, ఎస్ ఎం అలీ, ముమ్మిడి శ్రీను, కాలి విజయ్ కుమార్, షేక్ అబ్రిష, గౌతు రాజా, వెంకటేష్, రమేష్ బాబు, హరినాథ్ బాబు, ఎస్ కృష్ణవేణి, దల్లి శ్రీనివాస్, బంగారు రామకృష్ణ, పిల్ల రాజు, రావుల రమేష్, సురవరపు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

టెండరు ప్రకటన నెం. WAT-TRD-9A-20-21DT271022

పని పేరు మరియు ప్రదేశం: వాల్తేరు డివిజన్ నందు ఎలక్ట్రికల్ (TRD) డిపార్టుమెంట్ పరిధిలో వివిధ రకాల అగ్నిమాపక సాధనములు గ్యాస్, డ్రైకెమికల్ పౌడరు వగైరా నింపుటతోపాటు, పాడయిన విడి భాగములు మార్చుటతోసహా 16 నెలలు కాలం పాటు మెయింటెనెన్స్ చేయుట.

టెండరు విలువ: ₹ 96,152.48, బయానా: ₹ 1,900/-, పని పూర్తి చేయు కాలం: LOA తేదీ నుండి 16 నెలలు.

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 17.11.2022న 1500 గంటలకు

పూర్తి వివరములు లభించు వెబ్‌సైట్: http://www.ireps.gov.in

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు (TRD), వాల్తేరు

PR-653/N/22-23

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

టెండరు ప్రకటన నెం. WAT-TRD-24-21-22DT271022

పని పేరు మరియు ప్రదేశం: వాల్తేరు డివిజన్ యొక్క ట్రాక్షన్ సబ్ స్టేషంస్/సెక్షనింగ్ పోస్ట్స్/సబ్ సెక్షనింగ్ మరియు పారాలాలింగ్ పోస్ట్ 15 నెంబర్లు వద్ద ఎర్తింగ్ గ్రిడ్ రీప్లేస్‌మెంట్ చేయుట.

టెండరు విలువ: ₹ 86,00,320/-, బయానా: ₹ 1,72,000/-, పని పూర్తి చేయు కాలం: 10 నెలలు.

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 17.11.2022న 1500 గంటలకు

పూర్తి వివరములు లభించు వెబ్‌సైట్: http://www.ireps.gov.in

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు (TRD), వాల్తేరు

PR-654/N/22-23

# ఉత్సాహంగా సాగిన త్రీ కే రన్

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా దిశ పోలీస్ స్టేషన్ డిఎస్పి మల్ల మహేశ్వరరావు అధ్వర్యంలో సోమవారం స్థానిక రింగ్ రోడ్డు వద్ద నుండి నిర్వహించిన త్రీ కే రన్ ను అనకాపల్లి జిల్లా ఎస్పీ గౌతమిశాలి జెండా ఊపి ప్రారంభించారు. రింగ్ ప్రారంభమైన రన్ మెయిన్ రోడ్డు గుండా నెహ్రూ చౌక్ వరకు ఉత్సాహంగా సాగింది. కార్యక్రమంలో సిఐలు డి మోహన్ రావు, రవికుమార్, పలువురు పోలీసు అధికారులు కానిస్టేబుల్ హెూంగార్డులు పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

# స్పందనకు 250 విజ్ఞప్తులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ఉదయం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.

సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో 250 విజ్ఞప్తులు అందాయి. ఈ కార్యక్రమంలో డి.ఎల్.డీ.ఓ పూర్ణిమ దేవి , జివిఎంసి అడిషనల్ కమిషనర్ వర్మ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనర్ కు అక్కరమాని వినతిపత్రం అందజేత



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** నగర పోలీస్ కమిషనర్ శ్రీకాంత్ ఐపీఎస్ ని విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయ నిర్మల కలిసి వినతిపత్రాన్ని అందజేశారు . ఈ సందర్భంగా ఆమె నగర పోలీస్ కమిషనర్ దృష్టికి ఆరిలోవ, ఎంవిపి కాలనీ, త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్ల పై ప్రత్యేకంగా నిఘా పెట్టాలని కోరారు అదేవిధంగా తోట గరువు హై స్కూల్ , రవీంద్ర నగర్ కొండవల్లు ప్రాంతం, జోడుగుల్ల పాలం , ముడసరలవ పార్క్ , జాలారిపేట స్మశానం, అప్పుఘర్ స్మశాన వాటిక తదితర ప్రాంతాల్లో గంజాయి, ఇతర మత్తు పదార్థాలు వాడకం ఎక్కువగా ఉన్నట్టు పలువురుమా దృష్టికి తీసుకువచ్చారని దీనిపై ప్రత్యేక నిఘ పెట్టాలని కోరారు. పాఠశాలల, కళాశాలలో దిశ యాప్ గురించి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి దిశా యాప్ పై అవగాహన పెంచాలని ఆమె కోరారు.

# భీమిలి నీడి వెల్ఫేర్ ఆధ్వర్యంలో కళ్ళద్దాల పంపిణీ



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** అక్టోబర్ నెల పదహారవ తేదీన శంకర్ నేత్రాలయ సహకారంతో భీమిలి నీడి వెల్ఫేర్ ఆధ్వర్యంలో తగరపువలస సాయి రవీంద్ర స్కూల్ లో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించిన విషయం విదితమే. ఆ శిబిరంలో ఆపరేషన్ అవసరమైన యాభై మందికి శంకర్ ఫౌండేషన్ వారిచే ఉచితంగా ఆపెరేషన్ చేయడం జరిగింది. ఇందులో కళ్ళద్దాలు వాడవలసిన 105 మందికి సోమవారం భీమిలి నీడి వెల్ఫేర్ వారు ఉచితంగా కళ్ళ జోళ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా భీమిలి నీడి వెల్ఫేర్ సభ్యులు మాట్లాడుతూ గత నెలలో భీమిలి పరిసర ప్రాంతాలలో ఉన్న వారికోసం కూడా భీమిలి సన్ స్కూల్ లో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించి అక్కడ 40 మందికి ఉచితంగా కళ్ళద్దాలు పంపిణీ చేశామని, సోమవారం తగరపువలసలో 105 మందికి ఉచితంగా కళ్ళద్దాలు ఇచ్చామని చెప్పారు. ఇవి కాక ప్రతీ మూడు నెలలకు ఒకసారి తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు కూడా నిర్వహిస్తున్నామని చెప్పారు. భీమిలి నీడి వెల్ఫేర్ సభ్యులందరి సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతా మని సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు సూర్య శ్రీనివాస్ ముసునూరి, సన్నీ కాళ్ళ, శ్రీనివాస రెడ్డి వెంపాడ, సతీష్ వాండ్రాసి, జి ఆర్ ఉమ, అరుణ్ కుమార్, సురేష్ కుమార్ కాకర తదితరులు పాల్గొన్నారు.

## టెలికాం కంట్రోలర్ ఆఫ్ కమ్యూనికేషన్ అక్కౌంట్స్ (సి.సి.ఎ.) సిబ్బందిచే విజయవాడ లో స్వచ్ఛ భారత్ 2.0.




**విజయవాడ, (పీఐబీ):** ప్రతి పౌరుడు తమ పరిసరాలను అత్యంత పరిశుభ్రంగా నిర్వహించుకోవాలని కంట్రోలర్ ఆఫ్ కమ్యూనికేషన్ అక్కౌంట్స్ (సి.సి.ఎ.) కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కంట్రోలర్ కె. వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. డిపార్ట్ మెంట్ ఆఫ్ టెలికం, సి.సి.ఎ. ఆంధ్రప్రదేశ్ కార్యాలయంలో భారతప్రభుత్వ స్పెషల్ క్యాంపెయిన్, స్వచ్ఛతా 2.0 వారోత్సవాలు, అక్టోబర్ 24-31 మధ్య నిర్వహించారు.

జాయింట్ కంట్రోలర్, యమ్. సంధ్యా సమీరా నేతృత్వంలో యం.జి. రోడ్ లో ఉన్న మైక్రోవేవ్ టవర్ భవనం, పెన్షన్ విభాగాల ప్రాంగణం లో స్వచ్ఛ భారత్ కార్యక్రమాలను టెలికాం సిబ్బందితో నిర్వహించారు. స్వచ్ఛ భారత్ 2.0 కార్యక్రమం ఆరోగ్యభారత్ కు ఇతోధికంగా దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అకౌంట్ ఆఫీసర్లు, యన్. రాధ గోపాల్, సురేష్ కుమార్, బిక్షమయ్య, సంతోష్ కుమార్, భవాని, తదితరులు పాల్గొన్నారు.

నియంత్రం లేఖాధికారి కార్యాలయం, మైక్రోవేవ్ భవనము, P&T Colony, యం. జి. రోడ్, విజయవాడ -10, 0866-2484047.

# సర్వేజనా సుఖినోభవంతు : నాగఫణి శర్మ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** బ్రాహ్మణుడు అనే వాడు ఒక గ్రామానికి ఒక జిల్లాకు ఒక రాష్ట్రానికే కాక ప్రపంచ ఆస్తి అని బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ అన్నారు. మేడిపల్లి ఎం కన్వెన్షన్ హాల్‌లో బ్రాహ్మణ సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో జరిగిన ద్వితీయ వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నాటికి నేటికి ఏనాటికి బ్రాహ్మణుడు అనే వాడు ఒక కులం బాగుండాలనో లేక ఒక మతం బాగుండాలనో ఆశీర్వదించరని అందరూ బాగుండాలి సర్వేజనా సుఖినోభవంతు అనే వేద ఆశీర్వచనాలు మనస్ఫూర్తికి గా వస్తాయని వారు అన్నారు. నేటి తరం చదవాలి, చదివింది ఆచరించాలి అని చెప్పేదే వేదమని అన్నారు కులము గోత్రం ఇంటి వరకే బయటికి వెళితే సౌభ్రాతృత్వం కలిగి ఉండవలసిందే నని వారు ఆకాంక్షించారు. బ్రాహ్మణులపై జరుగుతున్న దాడులు అందరూ ఖండించాల్సిన అవసరం ఉందని అందరూ బాగుండాలని కోరుకునే బ్రాహ్మణుడు తప్పకుండ బాగుండాలని సమాజం కోరుకోవాలని వారు కోరారు. భగవద్గీత ఫౌండేషన్ చైర్మన్ శ్రీ గంగాధర శాస్త్రి మాట్లాడుతూ సమాజం మూడు ధర్మాలు పాటించాలని జైశ్రీరామ్, శ్రీకృష్ణ, భారత్ మాతాకీ జై అనే పలికితే సమాజం




హితం కోరుకున్నట్టుగా ఉంటుందన్నారు. జీవితం అంటే సుఖంగా బతకడం కాదు ధర్మంగా బతకడం అని గీత బోధించిందని, భగవద్గీత మత గ్రంథం కాదని అది ఒక ధర్మ గ్రంథం అని అన్నారు. మన తర్వాతి తరాల వారికి భగవద్గీతను ప్రచారం చేయవలసిన అవసరం ఉన్నదని, భగవద్గీత ప్రచారంతో ధర్మ ప్రచారం జరుగుతుందని అన్నారు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త బంగారయ్య శర్మ మాట్లాడుతూ అక్షరం శక్తివంతమైనదని సమాజంలో వేద ప్రతిష్ట జరగవలసిన అవసరం ఉందని అన్నారు బ్రాహ్మణుడు తన కోసం బ్రతకడని, సమాజ శ్రేయస్సు ఎల్లప్పుడూ ఆశిస్తాడని, ఈ విషయం క్షున్నంగా పరిశీలిస్తే అందరికి అర్థం అవుతుందన్నారు. బ్రాహ్మణ సంక్షేమ వేదిక వ్యవస్థాపక కార్యదర్శి బాల శ్రీనివాస్ మాట్లాడుతూ బ్రాహ్మణుడు వేదపాఠశాలలు అంతరించి పోతున్నాయని, పాఠశాలల సంఖ్యను పెంచుకోవాల్సిన అవసరం ఉన్నదన్నారు. వీలైతే ప్రతి బ్రాహ్మణ వ్యాపారి కానీ, IT ఉద్యోగులు కానీ వేదపాఠశాలను ప్రారంభించాలని, లేదా వేదపాఠశాలలకు ఆర్థికంగా సహాయ సహకారాలను అందించాలని కోరారు.ఏబి 6 ఛానల్ అధినేత శ్రీ విష్ణు దాస్ శ్రీకాంత్ మాట్లాడుతూ వేదపాఠశాలల పరిస్థితి చాలా దమనీయంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థికంగా ఆదుకోవాలని, వేద అధ్యాపకుల జీతాలు ప్రభుత్వాలు చెల్లించాలని కోరారు.ఇంకా ఈ సభ లో మంగపతి రావు, లక్ష్మి ప్రసాద్, మోహన్ కుమార్ గాంధీ, చొప్పకట్ల రాము, పావని శర్మ, అచ్యుత్ రామ శర్మ, పవన్ ప్రభాకర్, శ్రీ సందెల్ చంద్రశేఖర్ తదితరులు మాట్లాడారు. ఆ తరువాత జరిగిన సన్మాన కార్యక్రమం లో రెండు తెలుగు రాష్ట్రాలనుంచి విచ్చేసిన 50 మంది వేద పాఠశాలల వ్యవస్థాపకులు, అధ్యాపకులని అతిధులు ఘనంగా సత్కరించారు. బ్రాహ్మణ సంక్షేమ వేదిక ఆధ్వర్యం లో విచ్చేసిన అతిథులను, జిల్లాల కన్వీనర్లను ఘనంగా సన్మానించారు. అంతకు ముందు జరిగిన సంగీత సాహిత్య నృత్య వేడుకలలో బ్రాహ్మణ విద్యార్థుల ప్రదర్శన లతో ఆహుతులందరు పులకరించారు. కార్తీకమాస విశేష పూజలు నిర్వహించిన వేదపండితులు సభ్యులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఉభయ తెలుగు రాష్ట్రాలనుంచి బ్రాహ్మణ బందు మిత్రులు దాదాపు రెండు వేలమంది ఈ కార్యక్రమం లో పాల్గొని వేడుక ను జయప్రదం చేశారు.

# "ఉత్తరాంధ్ర జిల్లాల బ్రాహ్మణ అగ్రహారాలు" పుస్తకావిష్కరణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సోమవారం నాడు విశాఖపట్టణం దసపల్లా దర్శిని పంక్షన్ హాల్ నందు సయ్యద్ మీర్ మహమ్మద్ స్మారక పీఠం వారు ఏర్పాటు చేసిన "ఉత్తరాంధ్ర జిల్లాల బ్రాహ్మణ అగ్రహారాలు" పుస్తకావిష్కరణ జరిగింది.పై కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ , DIG మీనా హాజరయ్యారు.అతిథులు గా దేవాదాయ దర్మాదాయ శాఖ సలహాదారులు జ్యాలాపురపు శ్రీకాంత్ .యువజన బ్రాహ్మణ నాయకులు ద్రోణంరాజు వాత్సవ హాజరయ్యారు. ఇంత అద్భుత కార్యక్రమాన్ని జరిపించిన సయ్యద్ మహమ్మద్ యలియస్ గారిని అభినందిస్తూ హిందూ ముస్లిం ఐక్యత ను ప్రతిబింబించే చక్కని పరిశోధనా గ్రంథం ఉత్తరాంధ్ర బ్రాహ్మణ అగ్రహారాలు అవి రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఉపాద్యాక్షులు ఇనుగంటి రాకేష్ శర్మ అన్మారు. తరువాతి ప్రచురణ విజయనగరం లో ఆవిష్కరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమానికి విజయనగరం జిల్లా ప్రైవేట్ అర్చక పురోహిత సంఘు అధ్యక్షులు చళ్ళాపిల్ల విశ్వేశ్వర శాస్త్రి, ప్రధానకార్యదర్శి మర్ల రవికుమార్ . బ్రాహ్మణ నాయకులు నందగిరి శ్రీనివాస్ ,చెంచల రామకృష్ణ హాజరయ్యారు.

# జాబ్ మేళాని సద్వినియోగం చేసుకోండి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** కొయ్యూరు మండలం, శరభన్నపాలెం గ్రామంలో, లిగౌరవ అరకు పార్లమెంట్ శాసన సభ్యులు శ్రీమతి గొడ్డేటి మాధవి మరియు గౌరవ పాడేరు శాసనసభ్యులు శ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ముఖ్య అతిథులుగా విచ్చేసి, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అద్వర్యంలో మినీ జాబ్ మేళా కార్యక్రమం ఘనంగా ప్రారంభించారులి . ఈ సందర్భంగా లిపాడేరు ఎమ్మెల్యే శ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూలి నిరుద్యోగ యువత ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ జాబ్ మేళాలో మోహన్ ఫిన్ టెక్, మదర్ & ఫాదర్ హెూమ్ నర్సింగ్ సర్వీసెస్, సెంట్రల్ ఫార్మసీ కంపెనీలలో వివిధ రకాల ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు జరుగుతున్నాయని, ఇంటర్వ్యూలలో మంచి ప్రదర్శన కనబరచాలని , అత్మ విశ్వాసంతో ఇంటర్వ్యూలను ఎదుర్కోవాలనీ అభ్యర్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నేను సైతం వ్యవస్థాపకులు శివ ప్రసాద్, డైరెక్టర్ గాడి నాగమణి , కొయ్యూరు జెడ్.పి.టి.సి వారా నూకరాజు,కొయ్యూరు ఎమ్.పి.పి బడుగు రమేష్ బాబు, కొయ్యూరు వై.ఎస్.ఆర్ పార్టీ మండల అధ్యక్షులు జల్లి బాబులు, ఎమ్.పి.టి.సి సోమ గాంధీ, శరభన్నపాలెం సర్పంచ్ కిముడు సత్య నారాయణ, పెద్ద సంఖ్యలో వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐఐఐటీలో సీటు సాధించిన భీమిలి కేజీబీవి విద్యార్థినిని అభినందించిన డీఈఓ చంద్రకళ

**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి కస్తూరిభా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థిని కె. త్రిపురకు ఒంగోలు ఐఐఐటిలో సీటు రావడం చాలా ఆనందంగా ఉందని విశాఖపట్నం జిల్లా విద్యాశాఖ అధికారిని ఎల్. చంద్రకళ అన్నారు.

విశాఖపట్నలో ఉన్న డీఈఓ కార్యాలయంలో సమగ్ర శిక్షా అడిషనల్ కో ఆర్డినేటర్ జి. శ్రీనివాసరావు సమక్షంలో ట్రిపుల్ టిలో సీటు సాధించిన కె. త్రిపుర ఆమె తల్లిని డీఈఓ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యా శాఖ అధికారిని ఎల్. చంద్రకళ మాట్లాడుతూ భీమిలి కేజీబీవి బాలికల పాఠాశాలలో చదువుకున్న కె. త్రిపుర 2021-22 విద్యా సంవత్సరానికి సంబంధించి పదవతరగతిలో అత్యద్భుత ప్రతిభ కనబర్చి 600 మార్కులకు గాను 557 మార్కులు సాధించి అందరి మన్ననలు పొందిందని అన్నారు. పదవ తరగతిలో సాధించిన మార్కులకు గాను ఒంగోలు ఐఐఐటిలో సీటు సాధించిందని అన్నారు. సమగ్ర సర్వ శిక్ష అడిషనల్ కో ఆర్డినేటర్ జి. శ్రీనివాసరావు మాట్లాడుతూ దేవరాపల్లి మండలం కె.ఎమ్. పాలెం గ్రామానికి చెందిన కె. త్రిపురది పేద కుటుంబం అని అన్నారు. త్రిపురకు చిన్నప్పటినుండి చదువంటే ఇష్టం కావడంతో భీమిలి కస్తూరిభా గాంధీ బాలికల పాఠశాలలో చేర్పించారని అన్నారు. ప్రతీ విద్యా సంవత్సరంలో తనదైన శైలిలో చదువులో రానిస్తూ ఉండటంతో పదవతరగతి పరీక్షల్లో అత్యద్భుత ప్రతిభ కనబర్చి మంచి మార్కులు సంపాదించిందని అన్నారు. ఇప్పుడు దేశంలోనే అత్యున్నతమైన ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిందని అన్నారు. కె. త్రిపుర భవిష్యత్ లో ఇంకా బాగా రానించి కుటుంబానికి తను చదువుకున్న పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకొని వస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు. ప్రభుత్వ పాఠశాలలో కూడా మనసుపెట్టి చదువుకుంటే మంచి ప్రతిభను కనబర్చవచ్చు అని త్రిపుర ప్రూ చేసిందని అన్నారు. నేడు ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న ఎందరో విద్యార్థులకు త్రిపుర ఆదర్శమని ఆనందం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా భీమిలి కేజీబీవి విద్యార్థుల్లో అటు క్రీడలు, ఇటు విద్యకు సంబంధించి ప్రత్యేక శిక్షణ ఇస్తున్న పాఠశాల సిబ్బందికి డీఈఓ చంద్రకళ, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ జె. శ్రీనివాసరావు ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.

త్రిపురను అభినందించిన వారిలో భీమిలి మండల విద్యా శాఖాదికారిని బాలమణి, పాఠశాల పూర్వ, ప్రస్తుత ప్రిన్సిపాల్ లు గ్రేసీ లిల్లీ, గంగా కుమారి ఉన్నారు.

# 13 వ వార్డు లో రహదారి పనులకు శంకుస్థాపన



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 13వ వార్డు సచివాలయం పరిధిలోగల లక్ష్మీ నగర్, సాయి నగర్, గణేష్ నగర్ శివాజీ నగర్, ఏ ఎస్ ఆర్ నగర్ తదితర ప్రాంతాల్లో గతంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాలు నిర్వహించినప్పుడు స్థానిక ప్రజలు సమస్యలు తెలియజేయడంతో సుమారు 19.50లక్షలతో స్థానిక కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో విశాఖ తూర్పు నియోజక వర్గ సమన్వయకర్త అక్కరమాని విజయ నిర్మల బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి గడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి గడప గడపకి మన ప్రభుత్వం నిర్వహిస్తున్నామని దానిలో భాగంగా ప్రతి సచివాలయానికి 20 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేస్తున్నారని ప్రజలకు అత్యవసరంగా అవసరమైన కాలువలు రోడ్లు ఏర్పాటు చేస్తున్నామని ఆమె తెలిపారు . ఈ కార్యక్రమంలో జీవీఎంసీ వర్క్స్ ఏఈ అప్పాజీ సచివాలయ సిబ్బంది, వార్డు మహిళా అధ్యక్షురాలు శిరీష, స్థానిక వైకాపా నాయకులు పుణ్యవతి, దేవి, బేగం, రమణ, బేతా దుర్గారావు, వీర్రాజు వెంకట రెడ్డి పోలారావు, బాబురావు పాల్గొన్నారు.

జనహిత మ్యాట్రిమోనీ
తెలుగు బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక
విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం
9-3-16, పిఠాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, (మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం-530003
వేదిక : ప్రహ్లాదపురం, ఆర్టీసీ డిపో ఎదురుగా
సింహాచలం రోడ్డు, విశాఖపట్నం

తేది: 6-11-2022 (ఆదివారం)
సమయం: ఉదయం 11.00 గం.ల నుండి
మధ్యాహ్నం గం. 3.00 వరకు
శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు
హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై
బెంగుళూరు, పూణె వంటి ప్రముఖ
నగరాలలో పని చేస్తున్న సుమారు
400 మంది వధూవరుల వివరములతో...
రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు
9393949345, 8074541283
98492 76884 (వంగూరి గణేష్: విశాఖపట్నం)

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.